AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 156 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 15-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




ద్వైపాక్షిక సంబంధాల్లో మెరుగుదల: చైనాలో జైశంకర్




ఇండోనేషియాలో భారీ భూకంపం

## రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదు




- ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి వైకాపా నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.
- చంద్రబాబుపై పేర్ని నాని చేసిన కామెంట్లపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. మిగతా 2లో

## స్వచ్ఛతలో మంగళగిరిని
# నెం.1 తీర్చిదిద్దుతాం

**గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దాలి**

**స్వచ్ఛ మంగళగిరి సాధనకు ఈ అధునాతన వాహనాలు**

ఉండవల్లి నివాసంలో వాహనాలను లాంఛనంగా ప్రారంభించిన లోకేశ్

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తుంది. ఈ క్రమంలో విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వంద రోజుల్లో గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

స్వచ్ఛతలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ను నెం.1గా తీర్చిదిద్దేలా సుమారు రూ.4.40 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు.

చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారులు గుంతలు పూడ్చే అధునాతన పాత్ హెూల్ రోడ్ రిపేర్ వాహనాన్ని ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ జెండా ఊపి ప్రారంభించారు

ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించనున్నారు.




ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తుంది. ఈ క్రమంలో విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వంద రోజుల్లో గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దాలని అధికారులను మిగతా 2లో

## రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా




- ఒక మహిళా ప్రజాప్రతినిధికే రక్షణ లేని దిక్కుమాలిన పాలన ఇది
- తక్షణం సీఎం, డిప్యూటీ సీఎం, హెూంమంత్రి, డీజీపీ, మహిళా కమిషన్ స్పందించాలి
- దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి మిగతా 2లో

## విద్యార్థులూ.. కంపెనీలు సృష్టించాలంటే ఈ సబ్జెక్ట్ నేర్చుకోండి

విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తు కోసం ఎలాంటి సబ్జెక్టులను బాగా ప్రిపేర్ కావాలో టెలిగ్రామ్ సీఈవో పావెల్ దురోవ్ వెల్లడించారు.



విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తు కోసం ఎలాంటి సబ్జెక్టులను బాగా ప్రిపేర్ కావాలో టెలిగ్రామ్ సీఈవో పావెల్ దురోవ్ వెల్లడించారు.ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్టుకు టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ కూడా స్పందించారు. మిగతా 2లో

## పగలు తేనె పలుకులు.. రాత్రి బాంబు దాడులు

ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనను రష్యా తోసిపుచ్చింది.



ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనను రష్యా తోసిపుచ్చింది. దీంతో ఆగ్రహించిన మిగతా 2లో

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే
# తెలంగాణలో అభివృద్ధి సాధ్యం

కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్రంలో అసంతృప్తి

బీసీలకు కాంగ్రెస్ అన్యాయం.. రామచందర్‌రావు ఫైర్

తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.



చౌటుప్పల్: తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పిలుపునిచ్చారు.ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా చౌటుప్పల్‌కు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. మిగతా 2లో

## కాంగ్రెస్ సర్కార్ అంటేనే
# కర్షకుల ప్రభుత్వం

**మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం**

**ప్రతీ నియోజకవర్గంలో మైక్రో ఇండస్ట్రీస్**

**అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపడతాం**

**మీరు తప్పులు చేసి మాపై నిందలా..**

మంచిర్యాల జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాల్గొన్న శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, జూపల్లి

కాంగ్రెస్ సర్కార్ అంటేనే కర్షకుల ప్రభుత్వం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

ఖమ్మం జిల్లాలో పాలేరు జలాశయం నుంచి సాగర్ ఆయకట్టుకు భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీరు విడుదల చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు, ప్రాజెక్టులు అని అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే.. కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. ఆనాడు తప్పిదాలు చేసిందే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అని ఆరోపించారు.

కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని భట్టి అన్నారు.

గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు.



కాంగ్రెస్ సర్కార్ అంటేనే కర్షకుల ప్రభుత్వం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.ఖమ్మం జిల్లాలో పాలేరు జలాశయం నుంచి సాగర్ ఆయకట్టుకు మిగతా 2లో

## తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుంచి డిస్మిస్ చేయాలి



- నిరసన తెలిపితే కాల్పులా?
- మల్లన్న వ్యాఖ్యలు ఆయనవేనా? ప్రభుత్వం చేయించిందా?
- మల్లన్నపై మండలి చైర్మన్ గుత్తాతోపాటు పోలీసులకు ఫిర్యాదు
- తాను మామూలు ఆడబిడ్డను కాదని.. అగ్గిరవ్వనని వ్యాఖ్య

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల మిగతా 2లో

## ఏడాదిగా కృషి..
# గంజాయిని నియంత్రించాం

**వారికి సంక్షేమ పథకాలు ఆపివేస్తాం**

రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని హెూంమంత్రి అనిత తెలిపారు.

గంజాయిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి సమూల మార్పును తీసుకొచ్చాయని తెలిపారు.



రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని హెూంమంత్రి అనిత తెలిపారు. గంజాయిని అరికట్టేందుకు మిగతా 2లో

## చంద్రబాబు డైరెక్షన్ లో
# పోలీసు రాజ్యాంగం నడుస్తోంది

**ఏపీలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్న సజ్జల**

జగన్ పర్యటనకు వచ్చినప్పుడల్లా వందల మందిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారన్న సజ్జల

ప్రభుత్వ, పోలీస్ చర్యలపై ప్రైవేటు కేసులు వేస్తామన్న సజ్జల



రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో పోలీసు రాజ్యాంగం నడుస్తోందని వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై మిగతా 2లో

## త్వరలోనే పేర్ని నాని జైలుకు



- వైసీపీ అవినీతి, దురాగతాలు రోజుకొకటి బయపడుతున్న వేళ డైవర్షన్ పాలిటిక్స్‌కి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పేర్ని నాని తెరలేపారని తెలుగుదేశం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా విమర్శించారు.
- ప్రశాంతమైన పామర్రులో పేర్ని నాని అల్లర్లు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా పేర్ని నాని మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

అమరావతి: వైసీపీ అవినీతి, దురాగతాలు రోజుకొకటి బయపడుతున్న వేళ మిగతా 2లో

## విద్యార్థులూ.. కంపెనీలు సృష్టించాలంటే ఈ సబ్జెక్ట్ నేర్చుకోండి

"మీరు విద్యార్థిగా లెక్కలపై దృష్టిపెట్టండి. అవి సొంత మేధస్సుపై ఆధారపడటాన్ని నేర్పిస్తాయి. లాజికల్‌గా ఆలోచించడం, సమస్యలను విభజించడం, వాటిని సరైనరీతిలో దశల వారీగా పరిష్కరించడం తెలుస్తాయి. ఓ కంపెనీని నిర్మించడంలో.. ప్రాజెక్టులను మేనేజ్ చేయడంలో అవే అత్యంత కీలకమైనమైనవి" అని పేర్కొన్నారు. ఈ పోస్టును నెటిజన్లు బాగా ఇష్టపడ్డారు. దీంతో అతికొద్ది సమయంలోనే వేల లైక్‌లు, వందల కామెంట్లు, రీపోస్టులు వచ్చాయి.ఇక ఎక్స్ సీఈవో ఎలాన్‌మస్క్ కూడా ఈ పోస్టుపై స్పందించారు. 'ఫిజిక్స్(లెక్కలతోపాటు)' అని కామెంట్ పెట్టారు. దీనికి పావెల్ కూడా సానుకూలంగా స్పందిస్తూ.. "ం1. మీరు ఇప్పటికే లెక్కల్లో బలంగా ఉంటే.. ఫిజిక్స్ (భౌతిక శాస్త్రం), కంప్యూటర్ సైన్స్ నేర్చుకోవడం ప్రయోజనకరం. వాస్తవిక ప్రపంచంలో లెక్కలను అన్వయించడానికి ఆ రెండూ అద్భుతమైనవి. మీ తార్కిక, సంక్లిష్ట ఆలోచనా విధానాలకు పదునుపెడతాయి.

## పగలు తేనె పలుకులు.. రాత్రి బాంబు దాడులు

అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై మరోసారి మండిపడ్డారు. ఆయన తీరు తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్న ట్రంప్.. మాస్కోపై ఆంక్షలకు సిద్ధమయ్యారు. మరోవైపు, ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఆయుధాలను అందించేందుకు అంగీకరించారు."ఆయన (పుతిన్) ఉద్దేశమేంటో అర్థమవుతోంది. పగలు ఆయన చాలా అందంగా మాట్లాడుతారు. రాత్రయితే ప్రజలపై బాంబులతో విరుచుకుపడుతారు. అలాంటి ప్రవర్తన మాకు నచ్చట్లేదు" అని ట్రంప్ దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మాస్కోపై ఆంక్షల విధించే అంశాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. "రష్యాపై కొత్త, కఠిన ఆంక్షలు అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దీనిపై ఏం చేద్దామో చూద్దాం" అని అన్నారు. కాగా.. మాస్కోపై ఆంక్షల కోసం ఓ ద్వైపాక్షిక బిల్లును యూఎస్ సెనెటర్లు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రష్యాకు సాయం చేసే దేశాలపై 500శాతం టారిఫ్‌లు విధించేలా ఈ బిల్లును రూపొందించినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహమ్ తెలిపారు.

## తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుంచి డిస్మిస్ చేయాలి

కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఆదివారం కలిసిన కవిత.. మల్లన్న సభ్యత్వాన్ని రద్దుచేయాలని కోరారు. ఆయన వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయాలని విన్నవించారు. మల్లన్నపై డీజీపీ కార్యాలయంలో కూడా ఆమె ఫిర్యాదు చేశారు. ఆయా చోట్ల కవిత మీడియాతో మాట్లాడారు. మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలకు కోపం వచ్చి కొందరు నిరసన వ్యక్తం చేశారని, అంతమాత్రానికే ల్పులు జరిపి చంపేస్తారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి వెంటనే మల్లన్నపై చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆయనతో అలా మాట్లాడించింది ప్రభుత్వమే అని భావించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. కాల్పులపై దర్యాప్తు చేయాలని డీజీపీని కోరినట్లు చెప్పారు. తాను మామూలు ఆడబిడ్డను కాదు.. అగ్గిరవ్వను అని వ్యాఖ్యానించారు. మల్లన్న వ్యాఖ్యలపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. గత రెండేళ్లుగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నట్లు చెప్పారు. తన పోరాటం ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని కవిత అన్నారు. తనను అగౌరవ పరిచిన తీన్మార్ మల్లన్నపై బీఎన్ఎస్ 74,79 సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని అదనపు ఐజీ రమణకుమార్‌కు వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. మల్లన్న బీసీ బిడ్డ కాబట్టి ఏది పడితే అది మాట్లాడతానంటే చెల్లదని స్పష్టంచేశారు.

## త్వరలోనే పేర్ని నాని జైలుకు

డైవర్షన్ పాలిటిక్స్‌కి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పేర్ని నాని తెరలేపారని తెలుగుదేశం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా విమర్శించారు. ప్రశాంతమైన పామర్రులో పేర్ని నాని అల్లర్లు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా పేర్ని నాని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రౌడీలు, కిరాతకులు చేసే పనులకు.. పేర్ని నాని బ్యాచ్‌కు ఏం తేడా ఉందని ప్రశ్నించారు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా.అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో వర్ల కుమార్ రాజా మీడియాతో మాట్లాడారు. రాత్రులు ఎవరూ దాడులు చేస్తారనే అశాంతితో పామర్రు రైతులు ఉన్నారని చెప్పుకొచ్చారు.పేర్ని నాని వ్యాఖ్యలపై, ఫోన్ సంభాషణపై జగన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఏపీలో అశాంతిని సృష్టించేందుకు తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ అమలుతో జగన్ రెడ్డిలో ఆందోళన మొదలైందని అన్నారు. వైసీపీ నామరూపాలు లేకుండా పోతుందనే భయపడే పేర్ని నానితో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరదీశారని ఆక్షేపించారు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా.

## రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదు

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి వైకాపా నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబుపై పేర్ని నాని చేసిన కామెంట్లపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. చంద్రబాబు ఉన్నంత కాలం.. తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్న భావన జగన్, వైకాపా నేతలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని ధ్వజమెత్తారు.రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదని అన్నారు. తనకు సీఎం పదవి ఇవ్వలేదన్న అక్కసుతో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో జగన్ అనైతిక రాజకీయాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. "వైకాపా నేతలు చేసిన వ్యాఖ్యలు అమానుషమైనవి, నేరపూరితమైనవి. రాజకీయంగా తీవ్ర నిరాశలో ఉన్న ఆ పార్టీ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడలేకే ఆ పార్టీ దాడులకు ప్రేరేపిస్తూ.. అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోంది" అని యనమల మండిపడ్డారు.దయం నిద్రలేస్తూనే నాలుగు రకాల మందులు వాడుతూ.. పది సంతకాలు పెట్టడానికి చేతులు వణికే వారు చంద్రబాబు వయసు గురించి మాట్లాడుతున్నారని హోం శాఖ మంత్రి అనిత మండిపడ్డారు. తనకు వయసైపోయి ఎన్నికల్లో పోటీకి కుమారుడిని దింపిన విషయం పేర్ని నాని మరిచారా..? అని నిలదీశారు. పేర్ని నాని దిగజారి ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారో ప్రజలు గ్రహించాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో పబ్బం గడుపుకోవాలని చూసే వారిని ఉపేక్షించబోమని మంత్రి అనిత హెచ్చరించారు.

## 'రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా'

పెడన: కృష్ణాజిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికపై టీడీపీ గుండాలు చేసిన దాడికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలిన వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ దాడి నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ మహిళా నేతలు, మాజీ మంత్రి తానేటి వనిత, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విజయవాడ మేయర్ రాయని భాగ్యలక్ష్మితో పాటు పలువురు పెడనలో ఉప్పాల హారిక నివాసంలో ఆమెను పరామర్శించి, సంఘీభావం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుడివాడలో పోలీసుల సమక్షంలోనే ఒక మహిళా జెడ్పీ చైర్‌పర్సన్‌పై పాశవికంగా దాడి జరిగిందంటే, ఈ రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల మద్దతు లేకుండా టీడీపీ గూండాలు ఇంతటి ఘాతుకానికి పాల్పడతారా అని నిలదీశారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో రాష్ట్రంలో ఒక అరాచక పాలనను సాగిస్తున్నారని మండిపడ్డారు.

## ఇండోనేషియాలో భారీ భూకంపం

ఇండోనేసియాలో భారీ భూకంపం సంభవించింది. తులాల్ నగరానికి 177 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రతగా నమోదైంది. అయితే సునామీ వచ్చే అవకాశాలు లేవని వాతావరణ కేంద్రం వెల్లడించింది.పశ్చిమ ఇండోనేషియాలో ఈ మధ్యాహ్నం 12:49 గంటలకు ప్రకంపనలు వచ్చాయి. ఈ భూకంపం కారణంగా అనేక ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వారు వెల్లడించారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందాలు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించాయి.ఇండోనేసియాను నిత్యం భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు వెంటాడుతుంటాయి. 2004లో 9.1 తీవ్రతతో ఏర్పడిన భూకంపం కారణంగా ఒక్క ఇండోనేషియాలోనే 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రాంతం 'రింగ్ ఆఫ్ ఫైర్'గా పిలిచే అగ్నిపర్వతాల జోన్‌లో ఉంది.

## ద్వైపాక్షిక సంబంధాల్లో మెరుగుదల: చైనాలో జైశంకర్

బీజింగ్: భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తాజాగా చైనా రాజధాని బీజింగ్‌లో చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌ను కలుసుకున్నారు. తన పర్యటన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సానుకూల చర్చలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చైనా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో)అధ్యక్ష పదవికి భారతదేశం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.జైశంకర్ తన 'ఎక్స్' పోస్టులో తాను బీజింగ్ కు చేరుకున్నాక ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌ను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. చైనా ఎస్‌సీఓ అధ్యక్ష పదవికి భారతదేశం మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశానని పేర్కొన్నారు. ఇరు ద్వైపాక్షిక సంబంధాలలో మెరుగుదల గమనించానని, తన పర్యటనలో జరిగే చర్చలు సానుకూల పథాన్ని కొనసాగిస్తాయని నమ్ముతున్నానని అన్నారు.గతంలో కజాన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ- చైనా అధ్యక్షుడు జి జిన్ పింగ్ మధ్య జరిగిన సమావేశం అనంతరం రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. భారత్- చైనా దౌత్య సంబంధాలు 75వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాయన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ అంటేనే కర్షకుల ప్రభుత్వం

భట్టి విక్రమార్కతోపాటు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు, ప్రాజెక్టులు అని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే.. కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. ఆనాడు తప్పిదాలు చేసిందే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అని ఆరోపించారు. తప్పులు చేసిన భారత రాష్ట్ర సమితి నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

తప్పులు చేసింది కేసీఆర్.. మూల్యం చెల్లిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం

కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని భట్టి అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ . తమ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతు పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరాకు రూ.12 వేలు అందించామని గుర్తు చేశారు. వారి ఖాతాల్లో 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు జమ చేశామన్నారు. సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా ఇస్తామని చెప్పారు.

ప్రతి హామీని నిలబెట్టుకుంటాం

రాష్ట్రంలో 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టుకుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని చెప్పారు.

2.5 లక్షల ఎకరాలకు సాగు నీరు

కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు.మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబ డి ఉందని, రాష్ట్రంలోని ప్రతీ నియోజక వర్గంలో మహిళల కోసం మైక్రో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసి, వారు వ్యాపారాలు చేసుకునేలా కార్యక్రమాలు చేపడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల్లో మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారా వులతో కలసి భట్టి విక్రమార్క పర్యటించారు. లక్సెట్టిపేట లో నూతనంగా నిర్మించిన 50 పడకల సామాజిక ఆస్పత్రి, కళాశాల భవనాన్ని ప్రారంభించారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లిలో ఇందిరా మహిళా శక్తి సౌర విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు, ఐటీ పార్కుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన మహిళలకు గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వడ్డీ లేని రుణాలు అందించగా, బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీ లేని రుణాల పథకాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రకటించినప్పుడు కొందరు అవహేళన చేశారు. కానీ మొదటి సంవత్సరంలోనే రూ.21,600 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు కేటాయించి, ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేస్తున్నాం. మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పించి, బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తున్నాం. క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాల కోసం మహిళా సంఘాలకు స్థలాలు కేటాయించాం'అని భట్టి చెప్పారు.

సంక్షేమ పథకాల కోసం రూ.55 వేల కోట్లు ఖర్చు

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని రూ.22,500 కోట్లతో మొదలుపెట్టామని భట్టి విక్రమార్క తెలిపారు. సంక్షేమ పథకాల కోసం రూ.55 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అటవీ అధికారులతో ఇబ్బందులు ఎదుర్కొన్న గిరిజనుల కోసం ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రవేశపెట్టినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం కింద ఉచిత సోలార్ పంప్‌సెట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్, అవకాడో, వెదురు మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి చేపడతామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రివర్గం దృష్టి సారించిందని తెలిపారు.

మంచిర్యాలలో ఐటీ, ఇండస్ట్రియల్ పార్కు

మంచిర్యాలలో 212 ఎకరాల్లో దత్తసాయి ఇండస్ట్రియల్, ఐటీ, ఆటోనగర్ పార్కు ఏర్పాటుకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. మొత్తం 300 ఎకరాల్లో ఈ పార్కును నిర్మించనున్నట్లు తెలిపారు. మొదటి విడతగా రూ.30 కోట్లు కేటాయించామని, ఈ ప్రాజె క్టు ద్వారా 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు.పదేళ్ల రాష్ట్రంలో తప్పుమీద తప్పులు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.

## స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1 తీర్చిదిద్దుతాం

ఆదేశించారు.స్వచ్ఛతలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ను నెం.1గా తీర్చిదిద్దేలా సుమారు రూ.4.40 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారులు గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనాన్ని ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ జెండా ఊపి ప్రారంభించారు. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించనున్నారు.ఎంటీఎంసీ పరిధిలో బీటీ రోడ్లపై ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేందుకు రూ.1.48 కోట్ల విలువైన పాత్ హోల్ రిపేర్ వాహనంతో పాటు సుమారు రూ.1.2 కోట్ల విలువైన రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. స్వచ్ఛ మంగళగిరి సాధనకు ఈ అధునాతన వాహనాలు దోహదపడనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల ఛాలెంజ్‌ను అధికారులు స్వీకరించాలన్నారు. వంద రోజుల తర్వాత రోడ్లపై ఏమైనా గుంతలు ఉంటే వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఛాలెంజ్ ను తాము స్వీకరిస్తున్నామని, స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1 తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అధికారులు చెప్పారు.అధికారులు చాలెంజ్‌గా తీసుకుని వంద రోజుల్లో గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. స్వచ్ఛతలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దేలా సుమారు రూ. 4.4 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషీన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారులపై గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనానికి ఉండవల్లి నివాసంలో లోకేశ్ జెండా ఊపి ప్రారంభించారు.చెత్తను తరలించేందుకు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో వినియోగిస్తున్న రూ.1.91 కోట్ల విలువైన రెండు కాంపాక్టర్ వాహనాలు రాష్ట్రంలోనే మొదటిసారిగా మంగళగిరి నగరపాలక సంస్థకు అందుబాటులోకి వచ్చాయి. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తారు. ఎంటీఎంసీ పరిధిలో బీటీ రోడ్లపై ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేందుకు రూ.1.48 కోట్ల విలువైన పాత్ హోల్ రిపేర్ వాహనంతో పాటు సుమారు రూ.1.2 కోట్ల విలువైన రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. స్వచ్ఛ మంగళగిరి సాధనకు ఈ అధునాతన వాహనాలు దోహదపడనున్నాయి.ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల చాలెంజ్‌ను అధికారులు స్వీకరించాలన్నారు. వంద రోజుల తర్వాత రోడ్లపై ఏమైనా గుంతలు ఉంటే వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. లోకేశ్ చాలెంజ్‌ను తాము స్వీకరిస్తున్నామని, స్వచ్ఛత లో మంగళగిరిని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేశ్, అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి దారా దాసు, ఎంటీఎంసీ ఎస్ఈ శ్రీనివాసరావు, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిగా కృషి.. గంజాయిని నియంత్రించాం

రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి సమూల మార్పును తీసుకొచ్చాయని తెలిపారు.అలాగే అరకు అంటే కాఫీ గుర్తొచ్చేలా మార్చేశామని పేర్కొన్నారు. గంజాయి మూలాలను నిర్మూలించి, గంజాయి కింగ్ పిన్ లను అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకూ రూ.7 కోట్ల విలువైన ఆస్తుల్ని సీజ్ చేశామన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల కదలికలపై దృష్టి సారించాలని, వాళ్లు ఎక్కడికి వెళ్తున్నారు?ఏం చేస్తున్నారు? అని నిఘా పెట్టాలని హోంమంత్రి అనిత సూచించారు. గంజాయిని పండించే, విక్రయించే, వినియోగించే వారికి సంక్షేమ పథకాలను ఆపివేయాలన్న ప్రతిపాదన ఉందని, దీనిపై పునరాలోచన చేస్తామని చెప్పారు.గతంలో ఏపీ ఓ గంజాయి హబ్‌గా ఉండేదని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం నాడు హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పేవారని.. అయితే గత ఏడాది కాలంగా తాము చేసిన కృషి కారణంగా రాష్ట్రంలో గంజాయిని నియంత్రించగలిగామన్నారు. ఈగల్ అనే పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రతిపాదించారని చెప్పుకొచ్చారు. ఈగల్ స్థాపించినప్పటి నుంచి రవికృష్ణను డైరెక్టర్‌గా చేసి వర్క్‌ను ప్రారంభించామన్నారు. వైజాగ్ , విజయవాడ, రాజమండ్రిలో మూడు ఈగల్ టీంలు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ నుంచి వచ్చే రూట్లలో సీసీ కెమెరాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈరోజుకు 831 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడించారు.గత ప్రభుత్వంలో స్కూలు బ్యాగుల్లోకి గంజా ప్యాకెట్‌లు వెళ్లిపోయాయని హోంమంత్రి విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక యజ్ఞం తరహాలో గంజాయి నిర్మూలనకు పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీంలు రోజుకు ఒక్కచోట అయినా క్లాస్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని ఈగల్ టీం ప్రారంభించిందని చెప్పారు. క్యాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో 100 మీటర్లు వరకు పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకూడదని చెపుతున్నారన్నారు. మెడిసిన్‌లు, వైట్‌నర్, ఇంజక్షన్‌లు వాడుతున్నారని ఆపరేషన్ గరుడలో భాగంగామెడికల్ షాపులపై దాడులు చేశామన్నారు .ప్రిస్క్రిప్షన్‌లు లేకుండా అమ్మకుండా చూడాలని మెడికల్ షాపు యజమానులకు చెప్పామని తెలిపారు. గంజాకంటే వేరే పంటలు పండిస్తే అంతకు మించి డబ్బులొస్తాయని చెప్పి 40 లక్షల ప్రత్యామ్నాయ మొక్కలను పంపిణీ చేశామని వెల్లడించారు. 20 వేల ఎకరాల్లో ఉండే గంజాయిని ఇప్పుడు 90 ఎకరాల్లో కూడా లేకుండా చేశామని... జీరో కల్టివేషన్‌కు తీసుకువచ్చామని చెప్పారు. సిల్వర్ ఓక్‌కు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి మధ్య ఇంటర్ క్రాప్‌లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2024 నాటికి 68,620 కిలోలు గంజాయిని నాశనం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. సాగర్ ఆయకట్టు కింద 2.5 లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరు విడుదల చేస్తామని చెప్పారు. కృష్ణా బేసిన్‌లో పంటలకు ఇబ్బంది లేకుండా నీరు అందిస్తామన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం

అనంతరం నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌ను ఎందుకు ఎన్నుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు."భాజపా ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణయుగం తెస్తుంది. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మాత్రమే తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది. గత భారాస ప్రభుత్వం అవినీతిమయమైంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల్ని ఇబ్బందులు పెడుతోంది. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా భాజపా వైపు చూస్తున్నారు" అని రామచందర్‌రావు అన్నారు.కాంగ్రెస్ కు అధికారం ఎందుకు ఇచ్చామా అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా చౌటుప్పల్ కు విచ్చేసిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సన్మానసభలో రామచందర్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి స్వర్ణయుగాన్ని తీసుకొచ్చే సత్తా బీజేపీకే ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. రైతులు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, స్టూడెంట్స్ ఫీజు రీయంబర్స్మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్ అవినీతిని మూటగట్టుకుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల్ని ఇబ్బంది పెడుతోందని ఆరోపించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తో మాత్రమే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు.అర్హత ఉన్న అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకే రేషన్ కార్డులు ఇస్తున్నారని.. మిగతా వారి పరిస్థితి ఏమిటనీ ప్రశ్నించారు. రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని స్పష్టం చేశారు. రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటో పెట్టాలని సూచించారు. ఇవాళ(సోమవారం) నల్గొండ జిల్లాలో రామచందర్‌రావు పర్యటించారు. ఆయనకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బీజేపీ నేతలకు రాబోయే ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనేనని నొక్కిచెప్పారు.

## చంద్రబాబు డైరెక్షన్ లో పోలీసు రాజ్యాంగం నడుస్తోంది

ఆయన నిన్న మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే ప్రభుత్వ పెద్దలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా నేతలు దాడులు చేస్తే పోలీసులే వారికి రక్షణగా నిలుస్తున్నారని దుయ్యబట్టారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు సర్పంచ్ నాగ మల్లేశ్వరరావుపై హత్యాయత్నానికి పాల్పడ్డారని, ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఆయన త్వరగా కోలుకుంటారని, మృత్యుంజయుడిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నాగ మల్లేశ్వరరావుపై జరిగిన దాడి రాజకీయపరమైన హత్యాయత్నమని సజ్జల అన్నారు. దాడికి సంబంధించిన సీసీ కెమెరా విజువల్స్ భయానకంగా ఉన్నాయన్నారు. వైకాపా నేత అంబటి మురళిపై కేసు నమోదు చేశారని, దాడికి రెచ్చగొట్టేలా మాట్లాడిన ధూళిపాళ్లపై మాత్రం కేసు పెట్టలేదన్నారు. దీన్నిబట్టి చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగమల్లేశ్వరరావుపై దాడి చేసిన నిందితులకు సన్మానం చేసినా చేస్తారని ఎద్దేవా చేశారు.పెదకూరపాడు మాజీ ఎంపీపీని ఏడాది క్రితం దారుణంగా కొట్టారని, నెల్లూరులో ఇటీవల ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేస్తున్నా పోలీసులు పట్టించుకోలేదని, తాజాగా గుడివాడలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పై దాడి జరుగుతుంటే పోలీసులు అక్కడే ఉన్నా అడ్డుకోలేదని సజ్జల పేర్కొన్నారు. వైఎస్ జగన్ ఇప్పటి వరకూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదని అన్నారు. జగన్ పర్యటనకు వచ్చినప్పుడల్లా వందల మందిపై కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు.వైకాపాను చంద్రబాబు దుర్మార్గంగా అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ పరిణామాలపై ప్రైవేటు కేసు వేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జగన్ పర్యటనలకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నారన్నారు. తెదేపా నేతలు బరితెగించి దాడులకు పాల్పడుతున్నా ఇప్పటి వరకు ఒక్కరిపైనా కేసు నమోదు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదని అన్నారు. రాష్ట్రంలో మామిడి, పొగాకు, మిర్చి రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సజ్జల అన్నారు.

# సహకార సంఘాల చైర్మన్లు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి

కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్.

**ఆలమూరు, జూలై 14 (అఖండ భూమి న్యూస్):** చింతలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన నల్లా వెంకటేశ్వరరావు, (వెంకన్న) సోమవారం కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సంధిపూడి నుంచి,జనసేన నాయకులు, కార్యకర్తలతో కల్సి బయలుదేరిన ఆయన వాడపాలెం చేరుకుని ముందుగా బండారు శ్రీనివాస్ స్వగృహంలో ఆయనను కలిసి తనకు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ తగిన సేవలందించి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని వెంకన్నకు బండారు శ్రీనివాస్ సూచించారు. అనంతరం వాడపాలెంలోని ఎమ్మెల్యే బండారు స్వగృహానికి చేరుకున్నారు. అక్కడ అమలాపురం



ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావులను కలుసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. వెంకన్నను వారిరువురు అభినందించారు. సంగీత సుభాష్,తోట భవాని వెంకటేశ్వర్లు,తోలేటి సంతోషి అంజిబాబు, గారపాటి శ్రీనివాస్ చౌదరి,పెద్దిరెడ్డి పట్టాభి, సలాది జై ప్రకాష్ నారాయణ, బైరిశెట్టి రాంబాబు, దొడ్డ సత్తిపండు, దొడ్డ పుల్లయ్య, పళ్ళ ప్రసాద్,ఎం.రాంబాబు, పోలా బత్తుల అంజి బాబు, పి, నాగు,పి మణి, సలాది వెంకన్న, గేదెల గంగయ్య, ఎస్ మూల స్వామి, సలాది శ్రీను, పామర్తి శ్రీను, పామర్తి పల్లంరాజు, ఎస్ గంగరాజు, కీర్తి శ్రీనివాస్,ఎం.విజయ్, కె.విందు, పసుపులేటి వీరబాబు,వి. వీరబాబు, సామశివ,యూ.వెంకన్న, నల్లా బ్రదర్స్,కార్యకర్తలు, జన సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కారు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ కుటుంబానికి రూ.2,73,700/లు ఆర్థికంగా సహాయం జిల్లా ఎస్పీ బి కృష్ణారావు చేతులు మీదుగా అందజేత



**ఆలమూరు, జూలై 14 (అఖండ భూమి న్యూస్):** గత జూన్ నెలలో కోదాడ వద్ద జరిగిన కారు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ సుంకర బ్లెస్సన్ జీవన్ కుటుంబం కొరకు ఆర్థికంగా సహాయం చేయడానికి 2018 బ్యాచ్ కానిస్టేబుల్స్ సేకరించిన నగదు 2,73,700/- రూపాయలు సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు చేతుల మీదుగా జీవన్ తల్లికి అందజేయడం జరిగింది.ఆర్థిక సహాయం చేసిన వారందరికి జీవన్ తల్లి మరియు తమ్ముడు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా మీరందరూ ఒక మంచి కార్యక్రమం చేశారు దీన్ని ఇక ముందు కూడా కొనసాగించండి అని జిల్లా సిబ్బందిని మరియు ఇతర జిల్లాల నుండి సహకరించిన ప్రతి ఒక్కరిని జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మెచ్చుకుని వారిని అభినందించారు.ఇకపై మనలో ఎవరికీ ఇటువంటి రోజు రాకూడదని ఒకవేళ అనుకోని పరిస్థితుల్లో వచ్చిన ఎడల ప్రతి ఒక్కరూ మనమందరం ఒక కుటుంబం అనుకుని ఒకరికి ఒకరు సహాయం చేయడానికి ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్కసారి 2018 బ్యాచ్ కానిస్టేబుల్స్ మరియు మాకు ఆర్థికంగా సహకరించిన ఏఎస్పైలకు,హెచ్ సిలకు తదితరులు అందరికీ కూడా వారు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై సినీనటుడు ప్రకాష్‌రాజ్ విమర్శలు అనుచితం



సినీనటుడు ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలపై ఖండన

జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** అత్యంత ప్రజాదరణ కలిగిన ప్రజానాయకుడు పవన్‌కళ్యాణ్‌ను విమర్శిస్తూ వార్తల్లో ఉండాలని సినీనటుడు ప్రకాష్‌రాజ్ జనసైనికులు చూస్తూ ఊరుకోరని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి హెచ్చరించారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో రాజ్యభాష విభాగం స్వర్ణోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన హిందీ భాష గురించి మాట్లాడారు. మాతృభాష అమ్మ అయితే, హిందీ పెద్దమ్మ అని, మనం హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోయినట్లు కాదని, మరింత బలపడటం అని పవన్ కళ్యాణ్ చెప్పిన మాటల్లో ప్రకాష్‌రాజ్ పెడ అర్థాలు తీస్తూ.. అర్థం లేని పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాష్‌రాజ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

**ఇతర భాషలను గౌరవించటం తప్పా..?**

గతం నుంచి ప్రకాష్‌రాజ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను టార్గెట్ చేసి వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్నారని, పథకం ప్రకారం రాజకీయ ప్రేరణతో మాట్లాడుతున్నారని బాలాజి గుర్తు చేశారు. ఎవరికి అమ్ముడు పోయి పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తున్నారో ప్రకాష్‌రాజ్ సమాధానం చెప్పాలని నిలదీశారు. మాతృభాషను కాపాడుకుంటూ ఇతర భాషలను నేర్చుకోవడం, గౌరవించడం తప్పు ఎలా అవుతుందో ప్రకాష్‌రాజ్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు, అసలు ఇతర భాషలు నేర్చుకోవడమే తప్పంటే ప్రకాష్‌రాజ్ తెలుగు, తమిళ, హిందీ, మలయాళం భాషల్లో సినిమాలు చేయ్యగలరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ను ప్రతి విషయంలోనూ ప్రకాష్‌రాజ్ విమర్శించటం ఆనవాయితీగా మారిందని, పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత ఆయనకు లేదన్నారు. ప్రకాష్‌రాజు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని చేసిన విమర్శలకు క్షమాపణ చెప్పాలని, లేక పోతే పవన్‌కళ్యాణ్ అభిమానించి, అనుసరించే లక్షలాది మంది అభిమానుల ఆగ్రహానికి గురికాకతప్పదన్నారు.

# చిరుమామిళ్ళ గ్రామంలో అక్రమ పీడీఎస్ రేషన్ స్వాధీనం





**చిలకలూరిపేట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ పరిధిలోని నాదెండ్ల మండలం,చిరుమామిళ్ల గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 45 కింట్వాలు పిడిఎస్ రైస్ ని స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసిన అధికారులు.వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి,చిరుమామిళ్ల గ్రామంలోని 38వ నంబర్ డిపోలో పోతిరెడ్డి అంజిరెడ్డి అనే డీలర్ పేదలకు అందువలసిన రేషన్ బియ్యాన్ని వారికి ఇవ్వకుండా అక్రమంగా నిలువ చేసి అమ్ముకుంటున్నారు, ఈ విషయాన్ని గ్రామస్తులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు,ఆయన ఆదేశాల మేరకు నాదెండ్ల వీఆర్వో పోలీస్ అధికారులతో కలిసి అక్రమంగా నిల్వ ఉంచిన డిపో మీద ఆకస్మిక తనిఖీలు చేసి నిల్వ ఉంచిన పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# చిలకలూరిపేటలో అడ్డూ అదుపూ లేకుండా ప్లాస్టిక్ వాడకం...!?

ప్రజారోగ్యం, పర్యావరణానికి తీవ్ర ముప్పు..!

ప్లాస్టిక్ వాడకంపై అధికారులు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ కొరవడటంతో పరిస్థితి అదుపు తప్పుతోంది.

**చిలకలూరిపేట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో ప్లాస్టిక్ వాడకంపై అధికారులు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ కొరవడటంతో పరిస్థితి అదుపు తప్పుతోంది. నిబంధనలు ఉన్నప్పటికీ, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని, దీనివల్ల ప్రజారోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని స్పష్టమవుతోంది.

**టీ కోట్లలో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం..**

ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పట్టణంలో అత్యంత సాధారణంగా కనిపించే దృశ్యం టీ దుకాణాల్లో ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం. నిత్యం వేలాది మంది ప్రజలు ఈ ప్లాస్టిక్ గ్లాసుల్లో టీ తాగుతున్నారు. వేడి పానీయాలు ప్లాస్టిక్‌తో కలవడం వల్ల రసాయన కాలుష్యం జరిగి, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జీర్ణ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు కూడా దీనివల్ల రావచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. పట్టణంలో ఇన్ని అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజలు తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ప్లాస్టిక్ గ్లాసుల వాడకాన్ని కొనసాగించడం ఆందోళన కలిగిస్తోంది.

**పట్టించుకోని అధికారులు, కానరాని సచివాలయం**



**సిబ్బంది...**

ప్లాస్టిక్ నిషేధం, నియంత్రణపై ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ, చిలకలూరిపేటలో వాటి అమలు శూన్యం. మునిసిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకు తనిఖీలు నిర్వహించడం గానీ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం గానీ చేయడం లేదు. దీనితో వ్యాపారులు, ప్రజలు ఎటువంటి భయం లేకుండా ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వాడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం పర్యావరణ వినాశనానికి దారితీస్తోంది.

**ప్రజల్లో కొరవడిన చైతన్యం: మూగ జీవులకు మరణశాసనం**

ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి జరిగే నష్టంపై పట్టణ ప్రజల్లో కూడా పెద్దగా అవగాహన, చైతన్యం కనిపించడం లేదు. వాడిపారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీలను పూడ్చివేయడం, భూమిని, నీటిని కలుషితం చేయడం వంటివి జరుగుతున్నాయి. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా భావించి తింటున్న ఆవులు, కుక్కలు వంటి మూగ జీవులు తీవ్ర అనారోగ్యాలకు గురై మృత్యువాత పడుతున్నాయి. ఇది పర్యావరణ సమతుల్యతకు పెద్ద ముప్పుగా





మారుతోంది.పట్టణ ప్రజలు తమ ఆరోగ్యం, భవిష్యత్ తరాల క్షేమం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించడం అత్యవసరం. అధికారులు కూడా తక్షణమే స్పందించి, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే చిలకలూరిపేటలో ప్లాస్టిక్ కాలుష్యం మరింత ఉధృతమై, తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.

# సామాజిక మాధ్యమాలలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై జనసేన నాయకులు ఫిర్యాదు



**నెల్లూరు జూలై 14 (అఖండ భూమి న్యూస్):** నోటికి వచ్చినట్టు మా అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఇకనుంచి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోయేది లేదు కిషోర్ గునుకుల-జనసేన ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో రాష్ట్రంలో పలుచోట్ల సామాజిక మాధ్యమాల ద్వారా పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై ఫిర్యాదు. తక్షణమే స్పందించి వారిపై కేసు కట్టి విచారణకు ఆదేశించిన హెూమ్ మినిస్టర్ అనితకు ధన్యవాదములు తెలియజేస్తూ... జనసేన నాయకులు గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు ఎవరైనా వాళ్ళని ఖండించి తిప్పి కొట్టే విధంగా చర్యలు తీసుకోవటం జన సైనికులందరి బాధ్యతగా గుర్తు చేస్తున్నాము.... నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో 6%ష్ట% టౌన్ సిఐ సాంబశివరావుకి ఫిర్యాదును అందజేస్తున్న జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల,జనసేన పార్టీ లీగల్ సెల్ నాయకులు సింగంశెట్టి శ్రీరామ్,రూరల్ నాయకులు పావుజన్ని చంద్రశేఖర్ రెడ్డి,ఏటూరి రవి తదితరులు...

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి వెంకట్ రాజు ( చిన్న శ్రీను)



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మల్లేపల్లి సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దిడ్డి వెంకట్ రాజు (చిన్న శ్రీను) కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ శ్రీనుకి శుభాకాంక్షలు తెలియజేసి మల్లేపల్లి సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు వెలిది సుబ్రహ్మణ్యం, ఐ. గురు నాయుడు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, తెలగ రెడ్డి భద్రరావు, తెలగ రెడ్డి ప్రకాష్, చింతపల్లి వీరభద్రరావు, కాటేపల్లి భద్రం, తలాడి బాబురావు, దిడి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సంకటహర చతుర్థి పూజలు



**ఆలమూరు, జూలై 14 (అఖండ భూమి న్యూస్):** ఆషాడ బహుళ చతుర్థి సందర్భంగా సోమవారం పెదపళ్ళ బాల గణపతి, చింతలూరు శ్రీ లక్ష్మీ గణపతి, ఆలమూరు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాల్లో సంకటహర చతుర్థి పూజలను వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారికి పాలు, తేనె, చందనం, విభూధి, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు, గరిక అర్చనలు చేశారు. చింతలూరు, ఆలమూరు ఆలయాల్లో సంకటహర చతుర్థి హెూమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కొత్త రేషన్ కార్డులు.. పేర్ల చేర్పులు, మార్పుల ప్రక్రియ షురూ!



**నెల్లూరు జూలై 14 (అఖండ భూమి న్యూస్):** కొత్త రేషన్ కార్డులు.. పేర్ల చేర్పులు, మార్పుల ప్రక్రియ షురూ! ఆంధ్రప్రదేశ్ : కొత్త రేషన్ కార్డుదారులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కొత్తగా ఇవ్వనున్న బియ్యం కార్డులకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వం మే 7వ తేదీ నుంచి ప్రత్యేక ప్రక్రియ ప్రారంభించింది. కుటుంబ సభ్యుల విభజన, మృతుల పేర్ల తొలగింపు, చిరునామా మార్పు, కొత్త సభ్యుల చేర్పు వంటి అంశాలకు కూడా ఈ సందర్భంగా అవకాశం కల్పించారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# నాగిరెడ్డిపాలెం పొలాలలో గుర్తు తెలియని మృతి దేహం లభ్యం



**నాయుడుపాలెం జూలై 14 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు జిల్లా కలిగిరి మండలం నాగిరెడ్డి పాలెం పొలాల్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం నాగిరెడ్డి పాలెం పొలాల్లో: నెల్లూరు జిల్లా, కలిగిరి మండలం, నాగిరెడ్డి పాలెం గ్రామంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది.ఉదయం పొలాలకు వెళ్లిన ఓ రైతు పొలం పక్కన మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటనా స్థలానికి చేరుకోవాల్సిన పోలీసులు.లి మృతుడి వయసు సుమారు 35 సంవత్సరాలు ఉండవచ్చని ప్రాథమిక అంచనా. ఎవరైనా హత్య చేసి ఇక్కడ పడేశారా లేక సహజ మరణమా అనే కోణంలో ఈ ఘటనపై తదుపరి విచారణ కొనసాగనుంది. పోలీసులు తెలియపరిచారు.

# రాష్ట్రాన్ని జగన్ దివాళా తీయించినా... జనం కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు : ప్రత్తిపాటి

- చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి మేలన్న పవన్ వ్యాఖ్యలపై ఆలోచన చేయలీ
- గతంలో జరిగిన నష్టాన్ని గుర్తించకుండా ఇంకా దోపిడీదారులకే వంతపాడితే ఎలా..?
- ప్రవాసాంధ్రులు.. సంపన్నులు పీ-4లో భాగస్వాములై.. నియోజక అభివృద్ధికి సహకరించాలి

**చిలకలూరిపేట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రాన్ని పాలిస్తున్నది జవాబుదారీ ప్రభుత్వమని, ప్రజలు ఐక్యంగా ఉండి ప్రభుత్వ పథకాలతో పాటు, అభివృద్ధి నిధులు సాధించుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. నాదెండ్ల మండలంలోని నాదెండ్ల, తూబాడు, జంగాలపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ప్రత్తిపాటి, తూబాడులో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైనేజ్ లు, రూ.20.80 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభించారు. రూ.6 లక్షలతో నాదెండ్ల పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు వేసే మంచినీటి పైప్ లైన్ పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**జగన్ రాష్ట్రాన్ని దివాళా తీయించినా.. ప్రజల సంతోషం కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు**

జగన్ దెబ్బకు పూర్తిగా దివాళా తీసిన రాష్ట్రాన్ని చంద్రబాబు ఏవిధంగా గట్టెక్కిస్తున్నారో, ప్రజల ముఖాల్లో ఆనందం కోసం సంక్షేమపథకాలు ఎలా అమలుచేస్తున్నారో అందరూ ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రతి తల్లి తన బిడ్డల చదువులకోసం పడే కష్టాన్ని గుర్తించే మంత్రి లోకేశ్ అర్హత కలిగిన ప్రతి మహిళకు తల్లికి వందనం ఆర్థికసాయం అందిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. జగన్ ఐదేళ్లపాటు ప్రజల ముఖం కూడా చూడలేదని, కానీ చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు.

**లిఫ్ట్ ల నిర్వహణను ప్రైవేట్ సంస్థకు అప్పగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం..**

నియోజకవర్గంలోని 55 లిఫ్ట్ లను సక్రమంగా నిర్వహించేలా ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్న ప్రత్తిపాటి, జనం అభిప్రాయాల ప్రకారమే నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే కాలువలు, వాగులను బాగుచేయడం జరిగిందన్నారు. 2019 ఎన్నికల్లో చేసిన పొరపాటు ప్రజలు మరలా చేయకూడదని, ముక్కూ..ముఖం తెలియనివారికి కొందరు ఓటేస్తే, అందరూ నష్టపోయారని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పటికీ అభివృద్ధి గురించి ఆలోచించకుండా, కొంతమంది దోపిడీదారులకే వంతపాడుతున్నారని, అలాచేసే వారు మరింత నష్టపోతారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**పవన్ వ్యాఖ్యలపై ఆలోచించండి...**



చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెంది భూములధరలు పెరుగుతాయని, పంట ఉత్పత్తులకు మంచి ధరలు లభించి రైతులు బాగుపడతారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. నాయకులు.. ప్రజలు ఐక్యంగా లేకపోతే వారితో పాటు భావితరాలు కూడా నష్టపోతాయనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. రాష్ట్రం... ప్రజలకోసమే చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తున్నాను అన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై అందరూ ఆలోచించాలన్నారు.

**నాదెండ్ల ప్రజలకు ఒక్క నెలలోనే రూ.2కోట్ల లబ్ధికలిగింది..**

ఒక్క నాదెండ్ల గ్రామ ప్రజలకే ఒక నెలలోనే రూ.2కోట్లకు పైగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమిప్రభుత్వానిదని ప్రత్తిపాటి చెప్పారు. ఈ లెక్కన రాష్ట్రంలోఎన్ని గ్రామాలుంటాయో.. ఎందరు ప్రజలకు... ప్రభుత్వం ఎంత సాయం అందిస్తోందో






ఆలోచించాలన్నారు. ఆర్థిక సమస్యలున్నా కేవలం ప్రజల సంతోషం కోసమే ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలతో పాటు.. మరెన్నో పథకాలు అమలు చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. నాదెండ్లకు చెందిన ఎన్నారైలు పీ-4లో భాగస్వాములై పేదకుటుంబాలకు అండగా నిలవాలని ప్రత్తిపాటి కోరారు. నియోజకవర్గంలో పేదకుటుంబాలు ఆర్థికంగా బలపడితే, చిలకలూరిపేట అభివృద్ధిలో భాగస్వాములైనట్టేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. నాదెండ్ల గ్రామం అభివృద్ధిలో ఇతర గ్రామాలకు రోల్ మోడల్ గా నిలవాలంటే ప్రజలంతా ఒకే తాటిపై ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, నల్లమోతు హరిబాబు, బసవయ్య, దగ్గుమల్లి సాంబయ్య, యాసిన్, వెంకటేశ్వర్లు, చెన్నుపాటి, నాగేశ్వరరావు, ఇన్నారెడ్డి, జ్ఞాన్ రెడ్డి, రాజు, సౌరెడ్డి, లక్ష్మీ రెడ్డి, కొండలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు.. 17 వరకు వర్షాలు



**నెల్లూరు జూలై 14 (అఖండ భూమి న్యూస్):** బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు.. 17 వరకు వర్షాలు బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు పొంచి ఉన్నాయని, సోమవారం(14వ తేదీ) నుంచి 17వ తేదీ వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉత్తర, పశ్చిమ బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమబెంగాల్ సరిహద్దు తీరంలో ఒక పీడనం, విదర్భ, మధ్యప్రదేశ్ సరిహద్దులో మరో పీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. పలు జిల్లాలకు ఆరంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏపీలోనూ వర్షాలు కురుస్తాయని తెలిపింది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వృక్షం సురక్షితమైన భవనాలలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐఎండి తెలియజేసింది

## నిర్మాణ దశలో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**వింజమూరు జూలై 14 (అఖండ భూమి న్యూస్):** వింజమూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నూతనంగా నిర్మాణం అవుతున్న అన్న క్యాంటీన్ ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సోమవారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అన్నా క్యాంటీన్ అందుబాటులోకి వస్తే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం రాత్రికి భోజనం పేదలకు అందించవచ్చు అని తెలిపారు. నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పటిష్టంగా నిర్మాణం జరుగుతున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్ పక్కన ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, జూపల్లి రాజారావు,గువ్వల కృష్ణారెడ్డి, కోదూరు నాగిరెడ్డి, తిరుపతి ఆచారి, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాసులు యాదవ్, పాములపాటి మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

## సీతా రాముల కళ్యాణంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**కావలి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** కావలి రూరల్ మండలం చెంచుగాని పాలెం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవం లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు పాల్గొన్నారు.ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు అనంతరం స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వార్ల ఆశీస్సులు తీసుకున్నారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి కావలి నియోజకవర్గంలో ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నారు.రాముని గొప్పతనం గురించి ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ పాలిటెక్నికల్ కాలేజ్ పునరుద్దించాలి

ఇంటర్నేషనల్ కొఫుకాన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్" బాకూరు పాండురాజు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 14 (అఖండ భూమి న్యూస్):** చింతపల్లి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను వెంటనే పునరుద్ధరించాలని ఇంటర్నేషనల్ కోఫుకాన్ కరాటే క్లబ్ చీఫ్.ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు కోరారు. సోమవారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పాండురాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వ్యవసాయ ఆర్గానిక్ పాలిటెక్నిక్ కళాశాల ఉండటం వల్ల గత 14 సంవత్సరాల నుండి గిరిజన విద్యార్థులు చదువుకొని చాలా మంది ఉపాధి పొందాలని అన్నారు అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రజలు అందరూ వ్యవసాయం మీద ఆధారపడి గిరిజనులు జీవిస్తున్నారని ఇలాంటి ఆర్గానిక్ కళాశాల ఉండడం వల్ల శాస్త్రవేత్తలు కూడా అవగాహన కల్పించడానికి మార్గదర్శకంగా ఉందని చెప్పారు .వెంటనే ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చయ్య నాయుడు సొరవ తీసుకొని ఆర్గానిక్ పాలిటెక్నికల్ కాలేజీని పునరుద్దించలని కోరుతున్నాము అని తెలియజేసారు కాలేజీ పునరుద్ధరణ కొర కు.గిరిజన ప్రాంతంలొ నాయకులు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి, పార్టీలకు అతీతంగా అందరూ కలసి ముందుకు రావాలని కోరారు.

## సంక్షేమ, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్రటూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 14 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు విడతల వారీగా ప్రజలకు అందిస్తూ ఏడాది పాలనలో ఎన్నో విజయాలు సాధి%శీ%చారన్నారు రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అన్నారు . ఈ కార్యక్రమంలోభాగంగా సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాత బస్టాండ్ శివాలయం వీధిలో ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో 13 వ రోజు నిర్వహించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడా. వెంకట సురేష్ కుమార్,కుంబిడిసింగి సర్పంచ్ వంతాల కృష్ణమూర్తి, గొండెలి సర్పంచ్,పలాసి సింహాచలం,ఎంపిటిసి రామారావు,కృష్ణారావు,తదితరులు పాల్గొన్నారులి

## ఒక్క ప్రమాణం.... ఒక్క సంతకం. కావలి పట్టణం.... కనక పట్టణం.



**కావలి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** మద్దూరుపాడు నుండి భాష్యం స్కూలు వరకు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణం.. బృందావనం కాలనీ నుండి ముసునూరు వరకు తదుపరి 8 లైన్లో రోడ్డు నిర్మాణం.. భాష్యం స్కూల్ నుండి బృందావనం కాలనీ వరకు ఇప్పుడు ఉన్న మాగుంట పార్వతమ్మ రోడ్డుకు ఇరువైపులా రోడ్డుకు కల్వర్టుకు మధ్య ఉన్న కాళీ ప్రదేశంలో రోడ్డు వెడల్పు చేయుట... రోడ్డు మార్జిన్ లో ఉన్న చిన్న చిన్న వ్యాపారులకు వసతి సముదాయం కల్పించుట.. మందాటి చెరువు ప్రాంతాన్ని వాకింగ్ ట్రాక్ , టాంక్ బండ్ మాదిరిగా అభివృద్ధి ,ముసునూరు చివరనుండి ఇందిరమ్మ కాలనీల కలుపుతూ బైపాస్ రోడ్డు, ఉదయగిరి బ్రిడ్జి దిగువన రోడ్డు ఇరువైపులా వ్యాపారులకు సముదాయాన్ని కల్పిస్తూ ఆ రోడ్డుకి శోభాయ మానం . పట్టణములు కొత్తగా సిమెంటు రోడ్లకు శంకుస్థాపనలు.. కలుగోలమ్మ గుడి దగ్గర ఉన్న కాలువ పైన స్లాబ్ వేసి ఆ ప్రాంతాన్ని విస్తరింపజేయుట.. అన్నపు గుంతను అద్భుతంగా తీర్చిదిద్దుట.. పట్ట నడిబొడ్డున ఉన్న రైతు బజార్ను ఆధునికరణ చేయుట.. రైల్వే అండర్ పాస్ లతో ప్రజలకు సుఖ ప్రయాణం.. ఇంకా ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం.. ఇవన్నీ.. కావ్య మార్క్.. ఒక్క ప్రమాణం... ఒక్క సంతకం

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)

ఈ వారం అన్నా క్యాంటీన్ దాత కీర్తిశేషులు స్వర్గీయ కొత్త నారాయణమూర్తి దమయంతి దంపతులు





**కాకినాడ జిల్లాజగ్గంపేట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొత్త నారాయణమూర్తి దమయంతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను కొత్తకొండ బాబు ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని పనులు కూడా మొదలుపెట్టామని తొందర్లోనే అన్నా క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కొత్త యశ్వంత్, వేములకొండ జోగారావు, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, ఎస్ చంద్రశేఖర్, తటవర్తి సత్యనారాయణ, బోండా నూకబాబు, మానేపల్లి బంగార్రాజు, మానేపల్లి వీర్రాజు గుప్తా, బొండాడ జగన్, వి రాధాకృష్ణ రావు, కొత్త నాగ పండు, కొత్త వీర్రాజు, కొత్త కుమార్, కొత్త నాగ వీర్రాజు, కొత్త నాగేశ్వరరావు, కొత్త ప్రసాద్, వి శ్రీరామ్ మూర్తి, కంచర్ల బాబు, వి నాగసత్య, కే నాగేశ్వరరావు, ఏ శివప్రసాద్, వి అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

# వింజమూరు రెవిన్యూ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



రెవిన్యూ అధికారులు సిబ్బందిపై ఆగ్రహం, తీరు మార్చుకోవాలని ఆదేశాలు..!

రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించండి..

ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పవద్దు..!

వైసీపీ ప్రభుత్వంలో అన్ని భూదందాలే.. వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించండి..!

ప్రజల నుండి, గ్రీవెన్స్ డే ద్వారా అర్జీలు అందుకున్న..ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!

**వింజమూరు జూలై 14 (అఖండ భూమి న్యూస్):** వింజమూరు తహసిల్దార్ కార్యాలయాన్ని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలోని అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. చెత్త,చెదారం దుమ్ము ,ధూళి, బూజు,ఉండడాన్ని చూసి, అసహనం వ్యక్తం చేస్తూ, పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రికార్డులను క్రమ పద్ధతిలో, పద్ధతి ప్రకారం ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం సోమవారం జరుగుతున్న గ్రీవెన్స్ డే లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వింజమూరు మండల నాయకులు కార్యకర్తలు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేయాలని, అది మీ ద్వారా కానప్పుడు జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమస్య ఎక్కడో ఒకచోట పరిష్కారం అయ్యేలాగా చూడాలన్నారు. అవసరమైతే నా వంతు నేను కూడా కృషి చేస్తానని నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రెవిన్యూ అధికారులు గతంలో చేసిన తప్పిదాలను సరి చేయవలసిన బాధ్యత నీ పైన కూడా ఉందన్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్లు, క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు, త్వరితగతిన జారీ చేయాలన్నారు. అధికారులపై ఫిర్యాదులు అందగా, వారిని పిలిచి మందలించారు. ఇంకోసారి ఇలాగా జరిగితే సహించేది లేదని, మానవతా దృక్పథంతో పేదవారికి సహాయం చేయాలన్నారు. పేదవారిని కూడా కార్యాలయం చుట్టూ తిప్పడం పద్ధతి కాదని హెచ్చరించారు. 15 రోజుల వ్యవధి లోపల ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగా నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. అధికారులకు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని, వాటిని అనుసరించి ముందుకు పోవాలని అలా పోనీ పక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఉదయగిరి నియోజకవర్గంలో గడపగడపకు తిరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించడంతోపాటు గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హమీద్, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, సిడిపిఓ పద్మజాకుమారి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు జూపల్లి రాజారావు, కోదూరు నాగిరెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, తిరుపతి ఆచారి, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాసుల యాదవ్, వసంత రావు, పాములపాటి మాల్యాద్రి, ఎస్.కె మహమ్మద్ భాష, సర్వేయర్, వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఎస్ టి ఏరుకుల కులస్తులు కు ఎస్ టి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

"ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు డిమాండు




**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు జిఎం వలస మండలం, తురక నాయుడు వలస లో గత 30 సంవత్సరాలుగా ఎస్టీ ఎరుకల కులస్తులు కు ఎస్ టి ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి అని పార్వతీ పురం కలక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ ఎస్టీ ఎరుకల కులస్తులు, వీరిని ఎర్రగొల్లలని కూడా పిలుస్తుంటారని వీరు 30 కుటుంబాలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు అని వీరికి గతంలో ఎస్టీ కుల దృవీకరణ పత్రాలు మంజూరు చేసేవారని గత ఆరు నెలలుగా తురక నాయుడు వలస విఆర్ఓ గారు ఎస్టీ కుల దృవీకరణ పత్రాలు మంజూరు చేయడం లేదని అన్నారు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వక పోవడంతో వీరి పిల్లలు చదువులకు ,ఉద్యోగాలకు దూరం అవుతున్నారని అన్నారు తురక నాయుడు వలస గ్రామంలో ఉన్న కొంతమంది వీరికి ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వద్దని అడ్డుకోవడంతో విఆర్ఓ గారు ఇవ్వలేకపోతున్నామని చెప్పడం చట్ట విరుద్ధమన్నారు కులం అనేది జన్మతః వస్తుందని ఈ కులస్తులు దేశంలోన, రాష్ట్రంలోనా వివిధ ప్రాంతాలలో వలసవాదులుగా తమ మా తాత, ముత్తాతల నుండి జీవించేవారని వాళ్ళ జీవనం కోసం దొంగతనాలు చేయడం, అడుక్కోవడం ఇతర చిల్లర పనులు చేసేవారని వీరికి ఒక స్థిర నివాసం ఎక్కడా లేదని అన్నారు గత 30, 40 సంవత్సరాలుగా ఈ ఎస్టీ ఎరుకల కులస్తులు ఎర్రగొల్లల అనేవాళ్ళు శ్రీకాకుళం, విశాఖపట్నం ,తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి ,కర్నూలు, విజయనగరం ,పార్వతీపురం ఇంకా అనేక జిల్లాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని వ్యవసాయ పనులకు వెళుతూ గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆ సందర్భంలోనే ఈ కుటుంబాలు తురకనాయుడు వలసలు స్థిర నివాసం ఏర్పరచుకున్నారని అన్నారు వీరికి అన్నిచోట్ల ఎస్టీ కులధృవీకరి పత్రాలు మంజూరు చేస్తున్నారని ఆ పత్రాలు పెట్టినప్పటికీ రెవిన్యూ అధికారులు అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు సమగ్రంగా పరిశీలన చేసి వారి హక్కు ప్రకారం వారికి కుల ఎస్టీ ఎరుకల కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజేశ్వరి, అప్పారావు ఇతరులు పాల్గొన్నారు

# కలిగిరి లో సుపరిపాలనలో తొలి అడుగు..!



ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, అడుగు అడుగున జననీరాజనాలు..!

**కలిగిరి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** కలిగిరి మండల కేంద్రంలోని పాతూరులో సోమవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కలిగిరి మండలం తెలుగుదేశం నాయకత్వంలో కలిగిరి పంచాయతీ పరిధిలోని పాతూరులో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు నీరాజనాలు పలికారు. ఇంటింటికి తిరుగుతూ సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతూ, ఇంటింటికి తిరిగారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటికి పరిష్కారం మార్గాలను చూపారు. మహిళలు స్వాగతం పలికి, మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం ఈ ప్రభుత్వం లో అభివృద్ధి సంక్షేమ పథకాలకు కొదవలేదు, అన్ని పథకాలు అందుతున్నాయి అంటూ, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారి సారథ్యంలో ఉదయగిరి సిరుల గిరిగా అభివృద్ధి చెందుతుంది అని చెందుతుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, క్లస్టర్ , యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్ల సారథ్యంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పూసాల వెంగప నాయుడు, సుబ్బారెడ్డి, ఊస మధు ఇతర మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## సొసైటీ సింగిల్విండో అధ్యక్షుడిగా బొమ్మన రమాకాంతారెడ్డి



**వెల్దుర్తి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చెందిన స్వర్గీయ బొమ్మల శివ శంకర్ రెడ్డి తనయుడు బొమ్మనరమకాంతరెడ్డి సొసైటీ సింగిల్ విండో అధ్యక్షుడిగా సంబంధిత జిల్లా సొసైటీ అధికారుల ఆదేశాల ప్రకారంగా ఎన్నిక అయినట్లు ఆయా శాఖ అధికారులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు గా ఎన్నికైన బొమ్మన రమాకాంతరెడ్డి మాట్లాడుతూ.. స్వర్గీయ బొమ్మన శివశంకర్ రెడ్డి మా నాన్నగారు స్వర్గస్తులైన అనంతరం ఎన్నో సంవత్సరాలుగా సొసైటీ అధ్యక్షుడిగా పదవులు చేసి రైతులకు రుణాలు మంజూరు చేసి ప్రజల మనలను పొందిన మా నాన్నగారు అయినటువంటి బొమ్మన శివశంకర్ రెడ్డి దారిలోనే నడుస్తున్నట్టు తెలిపారు. నేను రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఎటువంటి అలసత్వం వహించని అన్నారు. సొసైటీ అధ్యక్షులతోపాటు మెంబర్లుగా ఏం కోదండపాణి డి వెంకటేశ్వర్లు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు.

## జనసేన ఫిర్యాదు మున్సిపల్ కమిషనర్ ఓ నందన్ పరిశీలన

నది లో మంచినీటి ట్యాంకర్ల కలుషితం కాకుండా చర్యలు...



**నెల్లూరు జూలై 14 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా పొర్లుకట్ట, పెన్నా పరివాహక ప్రాంతంలో చెత్తా,చదరం వేసి డ్రైనేజీ వాటర్ నేరుగా నదిలో కలపడం వల్ల నీరు కలుషితం అవుతుందని మున్సిపల్ శాఖా మాత్యులు శ్రీ పొంగూరు నారాయణ గారికి జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ గత వారంలో ఫిర్యాదు చేసిన మేరకు ఈరోజున కమిషనర్ మున్సిపల్ కమిషనర్ ఓనందన్ గారు నది పరివాహక ప్రాంతాలను సందర్శించి సందర్శించారు. దగ్గరలో ఉన్న మంచినీటి ట్యాంకర్లు కూడా కలుషితమవుతున్నాయని దాదాపుగా 5 అడుగులు పైకి కనిపిస్తున్న ట్యాంకర్లు పూర్తిగా గుర్రపుడెక్కలతో కూరుకుపోయాయని వెంటనే వాటిని పరిశుభ్రం చేయవలసిందిగా తెలిపారు. స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ ప్రాంత నది పరివాహక ప్రాంతాలను పరిశీలించి గుర్రపు డెక్కలను చుట్టుపక్క ఉన్న చెత్తాచెదాలను ఏరివేత,శుభ్రత చర్యలను సూచిస్తామని తెలపడం జరిగింది.

# అర్జీలను సత్వరమే పరిష్కారించాలి

నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 22 అర్జీలు





**కర్నూలు కార్పొరేషన్ జూలై 14 (అఖండ భూమి న్యూస్):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కారించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్‌యస్ 22 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి టిడ్కో అధికారి పెంచలయ్య పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. వెంకటాద్రి కాలనీ నందు తమ ఇళ్ళ వద్ద పైప్‌లైన్ వేయించాలని స్థానికురాలు బొగ్గుల రాజేశ్వరి విన్నవించారు.
2. క్లాప్ ఆటో డ్రైవర్లకు బకాయి వేతనాలను చెల్లించాలని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు చూపించాలని సిఐటియూ ప్రతినిధులు అంజి, మద్దిలేటి, అశోక్, తదితరులు కోరారు.
3. హెచ్‌డిసిటి ఆసుపత్రి నుంచి బియస్ఎన్ఎల్ కార్యాలయానికి వెళ్ళు మార్గంలో, సీతారామనగర్, కారల్ మార్క్స్ నగర్ నందు వీధి దీపాల సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు.
4. పెద్దపాడు లక్ష్మి విల్లాస్ వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు పి.కాశిరెడ్డి, వి.లక్ష్మి, సంజన్న, తదితరులు కోరారు.
5. ఏ.క్యాంపు భరత్ నగర్ నందు మౌలిక సదుపాయాల కల్పించాలని సరోజమ్మ, వేణుగోపాల్ తదితరులు కోరారు.

# వికలాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- వైన్ షాపులలో టెండర్లు లేకుండా వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి
- వికలాంగులకు వివాహ ప్రోత్సాహ బహుమతులను ఐదు లక్షలకు పెంచాలి
- వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి
- ఆగస్టు 13న వికలాంగుల గర్జనను విజయవంతం చేయాలి
- వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునీ మేము మాట తప్పమనే విధానాన్ని నిరూపించుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయాధ్యక్షురాలు సుజాత సూర్యవంశం అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అత్యధిక గృహంలో ఏర్పాటు చేసిన అఖిల పక్షాల కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలు వాటి అమలకు ఇచ్చిన అమీల విషయంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి గతంలో ప్రభుత్వం పెండింగ్లో ఉన్న అంశాల అమలుకై పోరాటం మొదలుపెట్టిందన్నారు. వైన్ షాపులలో టెండర్లు లేకుండా వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి, వికలాంగులకు వివాహ ప్రోత్సాహ బహుమతులను ఐదు లక్షలకు పెంచాలి, వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలకు ఆవస్తున్నప్పటికీ అన్ని అవయవాలు ఉండి ఏదో ఒక పని చేసుకుని జీవించగల వర్గాలకు ఏదో విధంగా మీకు వీలైనంతవరకు హామీలు నెరవేర్చుకుంటూ వస్తున్నారు

# అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ 79వ జయంతి వేడుకలు





**బెల్లంపల్లి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన సిపిఐ దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 79వ జయంతిని పురస్కరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ ఆశయ సాధన కోసం పట్టణ పార్టీ ఎల్లవేళల కృషి చేస్తుందని తెలియజేస్తూ,పట్టణంలో పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అందరు కూడా కృషి చేసి పార్టీ బలోపేతానికి కంకణ భక్తులు కావాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాముడు లక్ష్మణ్ గుండా మల్లేష్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఆయన మాట్లాడుతూ..గుండ మల్లేష్ నాటి నుండి తుదిశ్వాస వరకు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేశారని, భూమిలేని వారికి భూమి ఇచ్చి ఇల్లు లేని వరకు ఇండ్లు పంచి బూటకపు ఎన్కౌంటర్లపై గలమెత్తిన ఏకైక నాయకుడు గుండా మల్లేష్ అన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అవినీతికి తావు లేకుండా నిస్వార్థంగా ప్రజా శ్రేయసుకు పాటుపడినటువంటి గుండా మల్లేష్ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సిపిఐ పార్టీ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాదాన్ని వినిపించి రాష్ట్ర సాధనలో శక్తివంచనకు తావులేకుండా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనలేని సేవలు అందించినటువంటి గుండా మల్లేష్ ఈరోజు మనలో లేవకపోవడం చాలా బాధాకరమన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ..ఆనాటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వం అలాగే గుండ మల్లేష్ చేసినటువంటి పోరాటాలు గుర్తుతెచ్చుకొని మరి ఈనాటి నరేంద్ర మోడీ ఆ పోరాటాలను వాటి ద్వారా సంక్రమించిన హక్కులను అణిచివేతకు గురి చేస్తున్న తరుణంలో గుండా మల్లేష్ లేని లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు. ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ..ఎస్సీ ఎస్టీ,బీసీ మైనారిటీల ప్రజలందరి పక్షాన అనేక పోరాటాలు చేసి భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి అంచలంచలుగా కృషిచేసి సేవలందించిన వారిని ఈరోజు గుర్తు చేసుకుంటూ బెల్లంపల్లిని ఒక విద్యాలయాల వనంగా తీర్చిదిద్ది బస్టాండ్ గాని,రెండు ఫ్లైఓవర్ గాని,ఆసిఫాబాద్, బెల్లంపల్లిలో ఎన్నో ప్రాజెక్టుల కోసం వారు ఎంతో కృషి చేసినారని వివరించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ మాట్లాడుతూ.. పీడిత తాడిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అలుపెరుగని పోరాటాల కెరటం నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం గుండా మల్లేష్ మరి ఆనాడు ఇంద్రవెల్లిలోని స్థూపాన్ని గుర్తుతెలియని ఆగంతకులు ధ్వంసం చేస్తే అసెంబ్లీలో అమరవీరుల పోరాటాల త్యాగాల కోసం గర్జించి మరి ఇంద్రవెల్లి స్థూప పునర్నిర్మాణంలో ప్రధానమైనటువంటి పాత్ర పోషించిన గుండ మల్లేష్ ఈరోజు మనందరిలో లేకపోవడం మనందరి హృదయాలను కదిలించేటటువంటి విషయం అన్నారు. గుండ మల్లేష్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టు నాయకులంతా గుండ మల్లేష్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ,మహిళా సమాఖ్య సీనియర్ నాయకులు గుండా సరోజ, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,బి కే ఎం యు జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాబు, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,బికెఎంయు జిల్లా కార్యదర్శి గుండ చంద్రమాణిక్యం,ఏఐకె ఎస్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి మేకల రాజేశం,కొండు బానేష్,మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు బొల్లం సోని,పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం,బొంకూరి రామచందర్,బండారి శంకర్,పట్టణ నాయకులు స్వామి దాస్,తిరుమల, రాయమల్లు,రవిశంకర్,జమున,నస్పూర్తి తిరుమలేష్,గుండ ప్రశాంత్,గుండా శంకర్,సందీప్ కమల పద్మ తదితరులు పాల్గొన్నారు...

# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ ఆవిష్కరణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్లు విక్టర్ , చందర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తగిరంచ నరసింహారెడ్డి ఎస్ ఏ ఇంగ్లీష్ వ్రాసిన వీడియో సాంగ్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ పోటీని లిహరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణ. అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారనీ చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు.

**పోటీ ఐదు విభాగాలలో..**

1. 1వ తరగతి నుండి 5వ తరగతి,
2. 6వ తరగతి నుండి 8వ తరగతి
3. 9వ తరగతి నుండి 12వ తరగతి
4. డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు
5. ఇతరులు / సాధారణ పౌరులు

పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు.

ఈకో మిత్ర %https://ecomitram.app/nspc/ అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు. హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందనీ, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందనీ, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్దారాం రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు ఇసుక అనుమతులు ఇవ్వాలి

అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వ సల హాదారుడు షబ్బీర్ ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరకు అనుమతులు ఇవ్వాలని ఆటంకాలు కల్పించవద్దని దోమకొండ మండల అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాలు జారీ చేసినట్లు దోమకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక అనుమతులు ఇవ్వడం లేదని ఇసుక సరఫర లేక ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతుందనీ, లబ్ధిదారులు అవస్తలు పడుతున్నారని షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లినట్టు .ఇసుక సరఫర లేక ఇండ్ల నిర్మాణాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని మాజీ మంత్రి షబ్బీర్ కి విన్న వించారు. ఇసుక అందుబాటులో లేక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి మందగించిందదాంతో వెంటనే షబ్బీర్ అలీ తీసుకెళ్లగా దోమకొండ ఎంపిడిఓ ప్రవీణ్ ,ఎమ్మార్వో ఇతర అధికారులకు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చూడాలని అనుమతులు ఇవ్వాలని ఆదేశించారను పేర్కొన్నారు. పేదల ఇల్ల నిర్మాణాలు ఆగిపోతున్నాయని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారామ్ మధు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు సలహాదారు షబ్బీర్ అలీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, మాజీ సి డి సి చైర్మన్ ఐరేని నరసయ్య, విండో చైర్మన్ నాగరాజ్ రెడ్డి, రావులపల్లి నర్సారెడ్డి,అబ్రబోయిన రాజేందర్, అబ్రబోయిన రాజు, కొండ అంజయ్య, కొండ రాములు, అబ్రబోయిన రాజయ్య, నేతుల మల్లేశం యాదవ్, బొరేటి రాజు దోమకొండ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోనుగుంట భారతి ఉత్తరక్రియల కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు



**కావలి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీకి చెందిన గోనుగుంట భారతి ఉత్తర క్రియల కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తిరివీధి ప్రసాద్, దేవరకొండ శ్రీను, కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, శ్రీరాం మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు..

## 16 నుంచి జాతీయ స్థాయి కిక్? బాక్సింగ్? పోటీలు

బాక్సర్లను అభినందనలు తెలిపిన డాక్టర్ త్రినాథ్ కిక్ బాక్సింగ్ అకాడమీ చైర్మన్? డా. త్రినాథ్?



**కర్నూలు క్రీడా జూలై 14 (అఖండ భూమి న్యూస్):** చత్తీస్? ఘట్? రాష్ట్రం రాయపూర్?లోని సింగ్? జంజా ఇండోర్? స్టేడియంలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి కిక్? బాక్సింగ్? పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని డాక్టర్ త్రినాథ్ కిక్ బాక్సింగ్ అకాడమీ చైర్మన్? డా. త్రినాథ్? సూచించారు. ఏప్రిల్? 5,6వ తేదీల్లో రాష్ట్ర స్థాయిలో జరిగిన కిక్? బాక్సింగ్? పోటీలో విజయం సాధించిన బాక్సర్లు%ొ% జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. కర్నూల్ నుంచి సుజిత్,హరి కళ్యాణ్, అశోక్, ఎరుకల సుధీర్ రింగు విభాగంలో , తతామి విభాగంలో జయ కళ్యాణ్, ఉపేంద్ర ఉప్పరి, హరిచంద్ర ప్రసాద్, మురళి మోహన్, కోచ్ మహేష్ రెఫరీగా నరేంద్ర ఆచారి చత్తీస్? గడ్? రాయపూరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆదివారం కిక్? బాక్సర్ల ను డాక్టర్ త్రినాథ్ కిక్ బాక్సింగ్ అకాడమీ చైర్మన్? డా. త్రినాథ్? అభినందించారు. పోటీలో కర్నూలు సత్తా చాటి.. పతకాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో కర్నూలు జిల్లాకు, ఏపీకి మంచి పేరు తీసుకురావాలని సూచించిన డాక్టర్ త్రినాథ్ కిక్ బాక్సింగ్ అకాడమీ చైర్మన్? డా. త్రినాథ్?.. పోటీలో పాల్గొనేందుకు ఆర్థిక సాయం చేసి%ొ% క్రీడాకారులకు ఆల్? ది బెస్ట్? తెలిపారు.

## మత్తు పదార్థాలపై కృష్ణవాణి స్కూల్లో సైబర్ నేరాలు,మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు





**బాల్కొండ నియోజకవర్గం జూలై 14 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సోమవారం ఎస్ ఐ కే. సందీప్ ఆధ్వర్యంలో భీంగల్ పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల అలాగే మత్తు పదార్థాల గంజాయి మత్తు పదార్థాలకు యువకులు విద్యార్థులు దూరంగా ఉండాలని మద్యం అలవాటుకి బానిసై ఒకపక్క చదువు ఒకపక్క జీవితం నాశనం అవుతుందని ఎస్ ఐ కే సందీప్ విద్యార్థులను సూచించారు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల పేరు ఈ స్కూల్ పేరు నిలబెట్టాలని విద్యార్థులకు చెప్పడం జరిగింది మత్తు పదార్థాలపై పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ కే.సందీప్ మాట్లాడుతూ,గుర్తుతెలియని వ్యక్తులు మీ మొబైల్ ఫోన్ కు ఫోన్ చేసి బ్యాంకు నుండి మాట్లాడుతున్నాము మీ అకౌంట్ లో ప్రాబ్లెమ్ ఉంది.తొందరగా ఈ నెంబర్ కు మీ ఆధార్ కార్డు,పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్,డీటెయిల్స్ పంపించు మని కాల్ చేస్తే ఇలాంటి వ్యక్తులకు అసలుకి నమ్మకూడదు మీకు బ్యాంక్ సమస్య ఉందని ఎవరన్నా కాల్ చేస్తే మీరే నేరంగా బ్యాంకు వెళ్లి మీ సమస్యను మీ తల్లిదండ్రులతో వెళ్లి పరిష్కరించుకోవాలి సూచించారు. అలాగే గంజాయి, మత్తుపదార్థాలు లేని సమాజం నిర్మించేం దుకు యువత సహకరించాలని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నర్సయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తోటి డీలర్ కి ఆర్థిక సాయం అందజేసిన రేషన్ డీలర్లు



**బాల్కొండ నియోజకవర్గం జూలై 14 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలం మెండోరా గ్రామం లో, తమ, తోటి డీలర్, ఈర్ల, నారాయణ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న భీంగల్ మండల రేషన్ డీలర్లు తమ వంతు సహాయంగా ఈరోజు ఆయనకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది, ఇలాగే రాష్ట్రంలోని ఎంతోమంది రేషన్ డీలర్లు అనారోగ్య బారిన పడి ఆర్థిక స్తోమత లేక చాలా ఇబ్బందుల పాలవుతున్నారు మన రేషన్ డీలర్లు తమ వంతు సహాయంగా కొంతమేరకు అక్కడక్కడ సహాయం చేస్తూనే ఉన్నారు అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇన్సూరెన్స్ బీమా కల్పించాలని అనారోగ్యం కారణం వల్ల డబ్బులు లేక బాధపడుతున్న కొందరు డీలర్లకు ప్రభుత్వం ఆదుకోవాలని డీలర్ల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నాం మమ్మల్ని కూడా హెల్త్ కార్డు హెల్త్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వానికి కోరుతున్నాం కానీ మన రాష్ట్ర ప్రభుత్వం మరియు మన రాష్ట్ర యూనియన్ తరపు నుండి కూడా కొంతమేరకు ఆర్థిక సహాయం ఇచ్చినట్లయితే వారి కుటుంబాల్లో కొంచెం వరకు సంతోషం అన్న చూడగలుగుతాం అని విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో భీంగల్ మండల్ రేషన్ డీలర్లు పాల్గొన్నారు డీలర్ల ఐక్యత వర్ధిల్లాలని స్లోగన్ ఇచ్చారు

## కార్మికుడిని పరామర్శించిన గొంగిడి



**యాదగిరిగుట్ట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకంధుకూర్ ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్ళగూడెం గ్రామానికి చెందిన గుజ్జ బాలరాజును మాజీ డిసిసిబి చైర్మన్, ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ బిఆర్ఎస్ కార్మిక సంఘం అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి సోమవారం నాడు హాస్పిటల్ కి వెళ్లి పరమశించారు.....

## పచ్చలు నడుకుడానికి అన్వేష్ రెడ్డి పలు కార్యక్రమంలో సొంత గ్రామానికి అన్వేష్ రెడ్డి

పచ్చల నడుకుడా పెద్దమ్మ మందిరంలో వన మహోత్సవం




**బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల్ జూలై 14 (అఖండ భూమి న్యూస్):** వేల్పూర్ మండల్ పచ్చల నడుకుడా గ్రామంలో పెద్దమ్మ మందిరము దగ్గర వన మహోత్సవం లో పాల్గొన్న సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి. సొంత గ్రామంలో మందిరంలో దర్శించుకున్న అన్వేష్ రెడ్డి మందిరం ప్రాంగణంలో మొక్కలు నాటడం జ రిగినది అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కడు మన ఇంటి ఆవరణలో కనీసం రెండు చెట్లు నాటాలని చెప్పారు అలాగే ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీఓ సాయిల్ అలాగే సుఖేష్ నడు కూడా సెక్రెటరీ నవనీత ఆశ వర్కర్లు. గ్రామ మహిళలు మహిళా మండల్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుపెద్దమ్మ టెంపుల్ పెద్దలు సాయికుమార్. శ్రీనివాస్.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్. కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్.పి ఎ సి ఎస్ డైరెక్టర్ గట్టువతలనర్సారెడ్డి. మండల భోజన.చక్రపాణి.గడ్డల నరసయ్య. ఆది చిన్న ముత్తెన్న. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 15-07-2025

# కుక్కలు,పందులు,కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని వినతి

రోడ్లపై ప్రమాదకరంగా పడుకుంటున్న ఆవులను గోశాలకు తరలించండి



**బెల్లంపల్లి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో కుక్కలు,పందులు,కోతుల, బెడద నుండి ప్రజలను కాపాడాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కు ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ... బెల్లంపల్లి పట్టణంలో కుక్కల పందుల, కోతుల,బెడద చాలా ఎక్కువైందని గతంలో కూడా ఎన్నో మార్లు వినతి పత్రాలు ఇచ్చిన కూడా పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా మీ హయాంలో నైనా పట్టించుకోని బెల్లంపల్లి పట్టణంలో ఉన్న ప్రజలను కాపాడాలని కుక్కలు,చిన్నపిల్లల నుండి పెద్దవారి దాకా ఎంతో మందిని కరిచి గాయాలు చేస్తే చాలామంది పట్టణ ప్రజలు ఆసుపత్రుల పాలయ్యారని,అదేవిధంగా కోతులు ఇళ్లలోకి చొరబడి గాయాల పాలు చేస్తున్నాయని,అలాగే ఆవులు నడి రోడ్ల పైన పడుకొని ఉండటం వలన ఆవులు ఎటు జరగడం లేకపోవడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే రోడ్లపై పడుకుంటున్న ఆవులను గోశాలకు తరలించాలని కుక్కలు పందుల,కోతుల పట్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలను కాపాడాలని ఎంసిపిఐ(యు)పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆరేపల్లి రమేష్,ఆకాష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్..





కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 14 (అఖండ భూమి న్యూస్): ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ ల తో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 95 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి అర్జి దారులకు న్యాయం చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బహదూర్ పేట వాసులు



**ఆలేరు జూలై 14 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేట నుండి యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూరు గ్రామానికి వెళ్లే లింకు రోడ్డును కొందరు కంచవేసి ప్రజలకు ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమస్య పరిష్కారం కోసం కృషి చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ బహదూర్పేట వాసులు ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తమ గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరగా స్పందించిన ఆయన ప్రజల ఓట్లతో ప్రజాప్రతినిధిగా ఎన్నికైన తనకు ప్రజలు ఆదేశాలు జారీచేసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, నాయకులు వట్టిపల్లి సిద్ధి రాజు, కుళ్ళ నరసింహులు, సిద్ధులు, వస్పరి స్వామి, వట్టిపల్లి లక్ష్మణ్, కుళ్ళ సత్తయ్య, ఖమ్మంపల్లి శివకుమార్, పర్ష నరేష్, వట్టిపల్లి వినయ్, ఊత పవన్, మహిళా నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

# మల్లుకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన కుడుదుల



**ఆలేరు జూలై 14 (అఖండ భూమి న్యూస్):** నాగర్ కర్నూల్ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ డాక్టర్ మల్లు రవి జన్మదిన సందర్భంగా సోమవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ మల్లు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# ఆదోని ఇంద్రానగర్ ఏరియా ప్రజల విద్యుత్ సమస్యలను పరిష్కరించిన ఆదోని శాసనసభ్యులు పార్థసారథి వాల్మీకి

ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆదిక్రిష్ణమ్మ సహకారంతో





**జూలై 14 (అఖండ భూమి న్యూస్):** ఆదోని నియోజకవర్గం ఆదోని పట్టణమందు ఇంద్రానగర్ లోని ఇంద్రానగర్ ఏరియా నందు ఇంటర్మీడియట్ ఫూల్స్ ప్రభుత్వం నుండి ఆదోని శాసనసభలు పార్థసారథి వాల్మీకి గారు ఇంద్రనగర్ నందు కరెంటు పోల్స్ మంజూరు చేయించారు ఇందిరానగర్ నివాసముంటున్నటువంటి ప్రజలకు లో ఈ సమస్య పరిష్కరానికై ఇంద్రానగర్ ఏరియా ప్రజలు ఆదోని శాసనసభలు డాక్టర్ పార్థసారథి వాల్మీకి మరియు ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు ఆ వార్డ్ సమస్యలు ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదోని ఆదోని ఏడి పురుషోత్తం మరియు డి 1 ఎ ఈ లోకేష్ గారికి సృష్టికి తీసుకెళ్లాగా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ఆదోని ఇంద్రానగర్ ఫోల్సును మంజూరు చేసి ఆ వార్డ్ ప్రజలలు కృష్ణమ్మా కృతజ్ఞతలు తెలియచేశారు అనంతరం టీడీపీ రాష్ట్ర నాయకుడు వడ్డెమన్ గోపాల్ మాట్లడుతూ మా సమస్యను పరిష్కరించుటకై సహకరించిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి గారికి ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె అదికృష్ణమ్మ కు మా ఏరియా తరపున కృతజ్ఞతలు అని తెలిపారు అనంతరం విద్యుత్ శాఖ స గ్రేట్ టు జె ల్ యం ఈశ్వర్ నాయక్ కాంట్రాక్ట్ రంగస్వామి వీరందరికీ కూడా మా ఇంద్రానగర్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డేమాన్ గోపాల్ బాలు యాదవ్ శాంతమూర్తి స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు

# శ్రీశైల దేవస్థానం పరిపాలన భవనంలో సమీక్ష సమావేశం



**శ్రీశైలం జూలై 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానంకార్యనిర్వహణాధికారి అన్ని శాఖాధిపతులు, విభాగాల పర్యవేక్షకులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవలసిన ఆయా చర్యలపై చర్చించేందుకు జరిపిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారివారు పలు ఆదేశాలు జారీ చేయడం ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రసాదాలను భక్తులు ఎంతో పవిత్ర భావంతో స్వీకరిస్తారని, కావున ప్రసాదాల తయారీని సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. ముఖ్యంగా ప్రతిరోజు ఉండే ఆయా ప్రసాదాలన్నీ కూడా రుటకరంగా ఉండేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఆయా ప్రసాదాల తయారీలో ఆమోదింపబడిన చిట్టాన్ని అనుసరించాలన్నారు. అదేవిధంగా దేవస్థానం కొనుగోలు చేసే పదుకులన్నీ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. ఇంకా వారు మాట్లాడుతూ అన్నప్రసాదాలలోని వంటకాలన్నీ కూడా రుచికరంగా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వంటకాలలో వాడే కూరగాయలన్నీ కూడా తాజాగా ఉండాలన్నారు. అన్నప్రసాదవితరణ కూడా నిర్దిష్టమైన పద్ధతిలో ఉండాలన్నారు. ముఖ్యంగా వండిన ప్రతి వంటకం ప్రసాదాలు స్వీకరించే ప్రతి భక్తుడికి అందేవిధంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అన్నిప్రసాదవితరణలో సమయపాలన పాటించడం కూడా తప్పనిసరి అన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంత్రం వేళలో అల్పాహారాన్ని ఎటువంటి కాలతీతంకాకుండా భక్తులకు అందిస్తుండాలన్నారు. అన్నప్రసాదవితరణ సమయంలో ప్రతిః హాలును కూడా సిబ్బంది ఒకరు పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా క్షేత్రపరిధిలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బంధీగా ఉండాలన్నారు. ఆయా ప్రదేశాలలో చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించేవిధంగా సంబంధిత పర్యవేక్షక సిబ్బంది చర్యలు చేపడుతుండాలన్నారు. ముఖ్యంగా ఆనవించారం ఎక్కువగా ఉండే ప్రధాన వీధులు, ప్రధానకూడళ్ళు, దేవస్థాన పత్రాలు, కాటేజీలు. మొదలైనచోట్ల పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు జరుగుతుండాలన్నారు.అలాగే క్షిణపరిధిలోనూ, క్యూకాంప్లెక్సులో గల అన్ని శాచాలయాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కరబగుస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. అన్ని శౌచాలయాలకు కూడా నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు.క్షేత్రసుందరీకరణలో భాగంగా అవకాశం ఉన్నచోట్ల ల్యాండ్ స్కేపింగ్ గార్డెనింగ్ అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉద్యానవనసంధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి.మురళీబాలకృష్ణ ఎం. నరసింహారెడ్డి, అన్నిశాఖల సహాయ కార్యనిర్వహణాధికారులు విభాగాణ పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే చర్యలు ఉండవా?హెచ్చరిక బోర్డులు పెట్టడం వరికే పోలీసుల పనితీరా




**యానం జూలై 14 (అఖండ భూమి న్యూస్):** బహిరంగ మద్యపానం చట్టరీత్యా నేరం బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించటం ప్రజలకు-బాటసారు లకు-వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తుంది, ఇలా రోడ్లపై కానీ,ఖాళీ ప్రదేశాల్లో కానీ మద్యం సేవించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి,ఈనేరానికి 6 నెలల వరకు జైలుశిక్ష బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తుంటం వల్ల కొన్నిసందర్భాల్లో ఇతరులకు ఇబ్బందికరంగా మారుతుంది.బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతూ పట్టుబడితే పోలీసుల చట్టప్రకారం చర్యలు తీసుకుంటారనేది తక్కువ మందికే తెలుసని చెప్పాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం ఇతరులకు ఇబ్బంది కలిగిస్తుందని..ఇలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోబడతాయని పోలీసులు మందు బాబులకు మైకుల ద్వారా మరియు హెచ్చరిక బోర్డుల ద్వారా తెలిపాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే 6 నెలల వరకు జైలుశిక్ష పడుతుందని పోలీసులు మందుబాబులకు హెచ్చరించాలనే విషయము తెలియదా?? ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి,కానీ యానం ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు వరకే పరిమితం...జాతీయ రహదారి 214 యానం బైపాస్ యందు అనేక బ్రాందీ షాపులు ఉన్నాయి,ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో రద్దీగా ఉండే 214 నేషనల్ హైవే వెంబడి సుమారు 15 షాపుల వరకు ఉంటాయని,షాపులో మద్యం బాటిల్స్ తీసుకొని యానం ప్రాంతానికి చెందిన నేషనల్ హైవే పబ్లిక్ స్థలాలలో మద్యం సేవిస్తున్నారని,దీనిని అరికట్టడానికి యానం పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, బహిరంగ ప్రదేశాలలో మందుబాబులు మద్యం సేవిస్తూ చిందులేస్తూ,తాగిన గాజు సీసాలను రోడ్డుపై పగలగొట్టడం జరుగుతుందని, కుటుంబ సభ్యులతో అటువైపు వెళ్లాలంటేనే భయమేస్తుందని, కొన్ని సందర్భాల్లో గొడవలకు కూడా జరిగాయని,వీటిపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నట్టుగా ఎక్కడా కనిపించడం లేదని,దీనిని అరికట్టవలసిన యానాం-ఆంధ్ర పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, దీనిని అరికట్టవలసిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందని కానీ అవేవీ మాకు పట్టవని మావిధులలో సెల్ ఫోన్ తో చాటింగ్ లు ఫోన్ కాల్స్ మాట్లాడుకుంటూ, త్రిబుల్ రైడింగ్,నో పార్కింగ్,పర్మిట్లు లేకుండా యానం వస్తే వీళ్ళదగ్గర 300 తీసుకుంటారే తప్ప బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వాళ్లపై చర్యలు ఉండవని, బోర్డులు మాత్రమే ఉంటాయని అనే నినాదంతో పోలీసులు వ్యవహరిస్తున్నారని, ఈరహదారి యందు రాత్రిపూట ప్రయాణం చేయాలంటే మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని, దీనిని అరికట్టవలసిన బాధ్యత పూర్తిగా ఆంధ్రా - యానాం పోలీసుల పై ఉందని,యానాం పరిసర ప్రాంత నివాసిత ప్రజలు,బాటసారులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# 800 ల సంవత్సరాల యానం మీసాల వెంకన్న ఆలయం రాతికట్టడం కూల్చి మట్టిఇటుకలతో ఆలయం నిర్మాణం





**యానం జూలై 14 (అఖండ భూమి న్యూస్):** 15వ శతాబ్దంలో రాజమహేంద్రవరం చాళుక్య రాజులు రాతి కట్టడంతో నిర్మించిన యానాం మీసాల వెంకన్న-సద్దికూడు వెంకన్న ఆలయానికి ఎంతో ప్రసిద్ధి చెందినదని చరిత్ర చెబుతోంది,అటువంటి ఆలయాన్ని ఒక స్వార్థరాజకీయ నాయకుడు మల్లాడి కృష్ణారావు తన స్వార్ధానికి-దురహంకారానికి ఆ-ఆలయాన్ని మూలవిరాట్ తో సహా నేలమట్టం చేస్తున్నప్పుడు యానం నియోజకవర్గం ప్రజలు సుమారు 80,000 మంది వేడుకచూస్తూ అ-రాజకీయ నాయకుడికి భయపడుతూ

### ఉండడం ఒక విశేషం..

అయితే ఈ-అలయంను నేలమట్టం చేస్తున్నప్పుడు అక్కడ ఉన్నటువంటి భక్తులు/ప్రజలు సుమారు 15 మంది మాత్రమే గుడిని నేలమట్టం చేయకుండా అడ్డుకున్నారు తప్ప మిగతా జనాభా వేడుక చూస్తూ మల్లాడి కృష్ణారావు కనుసైగల్లో వనికిపోతూ ఉన్నారని విమర్శలు లేకపోలేదు. ఒకస్వార్థ రాజకీయ నాయకుడు తన స్వార్థానికి ప్రజలందరికీ చెందిన ఆలయంను నేలమట్టం చేస్తున్నప్పుడు వేడుక చూసిన ప్రజలు ప్రశ్నించకపోవడం-ప్రతిఘటించకపోవడం విడ్డూరమని విమర్శలూ లేకపోలేదు. స్వాతంత్ర్యానికి పూర్వం బాల్య- వివాహాలు చేయడంలో యానాం మీసాల-సద్ది కూడు వెంకన్న ఆలయం చాలాప్రసిద్ధి చెందింది...సంఘ సంస్కర్త రాజా రామమోహన్ రాయ్ అంకితభావంతో చేసిన కృషి కారణంగా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం శారదాచట్టం(బాల్య వివాహాల నిరోధకం) అమలులోకి తెచ్చిందని, భారతదేశంలో యానాం ప్రాంతం ఫ్రెంచివారి ఆధీనంలో ఉన్నందున బాల్యవివాహాలు చేసేందుకు సమీపంలోని రాష్ట్ర ప్రజలు ఈ-ఆలయానికి వచ్చేవారని,మద్రాస్- హైదరాబాద్ మరియు ఇతర సుదూర- ప్రాంతాల ప్రజలు కూడా యానాంకు వచ్చేవారని, బాల్యవివాహాలు ఈ- ఆలయంలో ప్రతీరోజూ సుమారు 100 ల్లో వివాహాలు జరిగేవని అందువల్ల యానాంను కళ్యాణపురమని కూడా పిలిచేవారని చరిత్ర చెబుతోంది,ఆలయం యొక్క ప్రత్యేకత స్వామివిగ్రహం అన్నవరంలోని సత్యనారాయణ స్వామివలే పెద్ద మీసాలు కలిగి ఉంటుంది, ఆ-కాలంనాటి సిల్పాలు ఈ-ఆలయంలో ఉండేవని-శాస్త్రాలు చెబతున్నాయని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు..యానాంలో కొంతమంది స్వార్ధపరులు,ఒకసార్థ రాజకీయ నాయకుడు మల్లాడి కృష్ణారావు గుడిని నేలమట్టం చేసి కొత్తగా గుడి-కడితే తన పేరును ఈఆలయును నేనే కట్టించాను కనుక తనపేరు ఆలయంపై చిరస్థాయిగా ఉంటాదనే స్వార్థంతో- దురహంకారంతో-మూర?త్వంతో సుమారు 800 సంవత్సరాల చరిత్ర మహిమకలిగిన ఆలయంని నేల మట్టడం చేయడం మరియు మూలవిరాట్ ను తీసివేయడం కూడా యానాం గ్రామానికి ప్రజలకు అప-శకునమేనని విమర్శలు లేకపోలేదు,మీసాల వెంకన్న ఆలయంను మూలవిరాట్ తో సహా కూలగొట్టిన ఘనత- మల్లాడిదే.....మీసాల వెంకన్న ఆలయంను కూలగొట్టే ముందు మల్లాడి కృష్ణారావుచెన్నై-హైకోర్టులో యానాం మీసాల వెంకన్న ఆలయం సుమారు 100 సంవత్సరాలు ఆలయంగా చూపించి ఆలయంను నేలమట్టం చేయడానికి ఉత్తర్వులు తెచ్చారని,అలాగే తిరుమల-తిరుపతి దేవస్థానం నుండి యానాం మీసాల వెంకన్న ఆలయం సుమారు 800 సంవత్సరాలదిగా చూపించి కోట్లాది రూపాయలు మీసాలవెంకన్న ఆలయం కట్టడానికి తెచ్చారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు...ఏది ఏమైనా దేవుడితో ఆటలాడిన ఎంతటివారికైనా శిక్ష-కర్మ అనుభవించక ఖాయమని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు.....యానం మీసాల వెంకన్న ఆలయాన్ని రాతి కట్టడంతో కడతానని చెప్పిన మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు మట్టి ఇటుకలతో పునః నిర్మాణం చేస్తున్న దానికి గల కారణాలేమిటి?? కోట్లాది రూపాయలు మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు జేబులోకి వెళ్తున్నాయా??? అసలు మీసాల వెంకన్న ఆలయానికి టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అథారిటీ అనుమతులు ఉన్నాయా?? ఈ ఆలయానికి సంబంధించిన వివరాలను సమాచార సహచట్టం ద్వారా సంబంధిత యానం మరియు పుదుచ్చేరి అధికారులను వివరణలు అడుగుతుంటే సమాధానాలు చెప్పకుండా దాటవేయడానికి గల కారణాలేమిటి??? ఈ ఆలయానికి సంబంధించిన డిటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్(డి.పి.ఆర్) ఎక్కడ??యానం మీసాల వెంకన్న నూతన ఆలయ పునః నిర్మాణంలో అన్ని అవకతవకలేనా??? ఇంకా ఎన్నెన్నో ప్రశ్నలకు సమాధానంగా మిగిలిపోతున్న చరిత్ర మహిమ గలిగిన యానం మీసాల వెంకన్న ఆలయం. ఇన్ని అవకతవకలు జరుగుతున్నా ఉత్సవదారులు మరియు ప్రజలు ఎందుకు నోరు మూసుకుని ఉంటున్నారు??నిజ- నిజాలను వెలికి తీసే పనిలో-పనిగా త్వరలో ఆధారాలతో సహా మీముందుకు అఖండ భూమి దినపత్రికలో చూడండి...

# పేటలో 'తల్లికి వందనం'పై ముమ్మర కసరత్తు

రెండు రోజుల్లో అర్హులందరికీ ఆన్‌లైన్ చేయాలని ఛైర్మన్ ఆదేశం



**చిలకలూరిపేట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు నేడు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఒక అత్యవసర సమావేశం జరిగింది. మున్సిపల్ ఛైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ సిబ్బంది, ఎడ్యుకేషన్ సెక్రటరీస్, వీఆర్వోలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.ముఖ్యంగా ' తల్లికి వందనం' పథకానికి సంబంధించి పట్టణంలోని అర్హత కలిగిన వారందరికీ రెండు రోజుల్లో విచారణ జరిపి, వారందరినీ అర్హులుగా గుర్తించి ఆన్‌లైన్ చేయాలని మున్సిపల్ ఛైర్మన్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.



### అర్హత నిర్ధారణకు స్పష్టమైన ఆదేశాలు

పొలాలు, స్థలాలకు సంబంధించి అర్హతలను నిర్ధారించడానికి వీఆర్వోలు బాధ్యత వహిస్తారు. ఇంటి పన్నులకు సంబంధించి మున్సిపల్ సిబ్బంది విచారణ జరుపుతారు.పట్టణంలోని గృహాల ఎలక్ట్రిసిటీకి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు పరిశీలిస్తారు.అర్హులైన వారందరికీ అర్హత కల్పించాలని, అదే సమయంలో ఆధార్‌లో లేని ఆస్తులను తొలగించి, ఈ పనిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఛైర్మన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

### పి.4 సర్వే, ఇంటి స్థలాలపై అవగాహన

అంతేకాకుండా, పట్టణంలో పీ.4 సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే, ఇంటి స్థలాలకు సంబంధించి ప్రజలకు పూర్తి సమాచారం అందించి అవగాహన పెంపొందించాలని సూచించారు.

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవారి అన్నప్రసాద వితరణ కు విరాళం



**శ్రీశైలం జూలై 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,116/-లను సూర్యదేవర సాంబ శివ రావు విశాఖపట్నం వారు అందజేశారు.ఈ మొత్తాన్ని అన్నప్రసాదవితరణ పర్యవేక్షకులు పి.దేవిక,కుఅందజేయడంజరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

అఖండ భూమి

మంగళవారం 15-07-2025

## పొగాకు రైతుల ఆవేదనను అచ్చం నాయుడు కి వివరించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి

పొగాకు కొనుగోలు ప్రక్రియ సులభంతరం చేయాలని కోరారు



**చిలకలూరిపేట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు... మార్క్ ఫెడ్ కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం.. అధికారుల అలసత్వం... కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను నేరుగా వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు,గుంటూరు సమీపంలోని లాం లో గల ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం పొగాకు కొనుగోళ్లపై జరిగిన రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశానికి హాజరై, మంత్రితో, అధికారులతో మాట్లాడి రైతుల ఇబ్బందుల్ని వారికి తెలియజేసి. కొనుగోళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేయాలని, తొలుత 5 నుంచి 20 క్వింటాళ్ల సరుకున్న రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోజువారీ కొనుగోళ్లను 300 క్వింటాళ్ల నంచి 500 క్వింటాళ్లకు పెంచాలని, ఆకు కొన్న వెంటనే రైతులకు డబ్బులు చెల్లించేలా చూడాలని, అలాచేస్తే కొనుగోళ్లలో వేగం పెరుగుతుందని అధికారులకు సూచించడం జరిగిందనీ. సహచర ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, బూర్ల రామాంజనేయులు కూడా తమ ప్రాంతంలోని రైతుల వెతల్ని మంత్రికి , అధికారులకు తెలియచేశారు.

## ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగు యువత అసెంబ్లీ కార్యదర్శి దండుప్రోలు సాయి





**ఐ. పోలవరం జూలై 14 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోలో ఉన్నప్పుడు ఎన్ని ఆటుపోట్లు వచ్చినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ పార్టీని బలోపేతం చేసుకుని తన పదవి పట్ల బాధ్యతగా పనిచేస్తూ 2024 ఎన్నికలలో పార్టీ విజయానికి తన వంతుగా కృషి చేసి పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతుగా కారకుడైన నియోజకవర్గ తెలుగు యువత అసెంబ్లీ కార్యదర్శి దండుప్రోలు సాయి సోమవారం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుని, నాయకులు దాట్ల పృద్వి, కాకర్లపూడి రాజేష్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయనను సత్కరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దండుప్రోలు సాయి తీవ్ర అనారోగ్యంతో సంవత్సరం పాటు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇటీవల తన ఆరోగ్యం స్థిమితం కావడంతో ఈరోజు ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుని నియోజకవర్గం లో ఓటమి నాయకులను కలిసి తన ఆరోగ్య పరిస్థితిని వివరించి ఇకపై పార్టీలో వేగవంతంగా ముందు కొనసాగుతానని తెలిపారు. అంతేకాకుండా తన అనారోగ్య సమయంలో ఆయనకు ఆర్థికపరంగా సహకరించినటువంటి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుకి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఓలేటి వెంకట్రావు, లంకే శ్రీను, మహిళా నాయకురాలు మల్లాడి కాసమ్మ, సొర్రా జీవన్, మరికొంతమంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంద్రప్రస్థ వెంచర్ ను పరిశీలించిన మున్సిపల్ అధికారి

డిటిసిపి ప్రకారం సౌకర్యాలు లేవని..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం పెర్కిట్ లోని ఇంద్రప్రస్థ వెంచర్ ను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు టిపిపిఓ సోహన్ సోమవారం పరిశీలించారు. పెర్కిట్ లోని సర్వే నెంబర్ 294/1/ఆ, 294/2/ఆ, 294/3/ఆ లో మూడు ఎకరాల 28 గుంటల స్థలంలో ఇంద్రప్రస్థ వెంచర్ ను వేశారని చెప్పారు. ఈ వెంచర్ లో సౌకర్యాలు లేనట్లు ఫిర్యాదులు రావడంతో మున్సిపల్ అధికారులు స్పందించారు. డిటిసిపి నిబంధన ప్రకారం బిటి రోడ్లు, మురికి కాల్వలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, త్రాగునీటి పైప్ లైన్, వాటర్ ట్యాంక్, రోడ్డుకు ఇరువైపులా పచ్చదనాన్ని పెంచే విధంగా మొక్కలు నాటాలన్నారు. మున్సిపల్ కు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన 10 శాతం స్థలంలో సైతం పార్క్ కోసం మొక్కలు పెంచాలన్నారు. ఈ వెంచర్ కు ఫైనల్ డిటిసిపి అనుమతి ఉందా లేదా అన్నది పరిశీలిస్తామన్నారు. పరిశీలించిన వివరాలతో కూడిన నివేదికను మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారికి అందజేస్తానన్నారు. డిటిసిపి నుంచి ఫైనల్ లేఅవుట్ అప్రూవల్ వచ్చిందా లేదా అన్నది పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది అర్జున్ ఉన్నారు.

## ప్రజావాణికి 76 దరఖాస్తులు



**సంగారెడ్డి జిల్లా జూలై 14 (అఖండ భూమి న్యూస్):** ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 76 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి, స్వయంగా స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా వాణి కార్యక్రమానికి ప్రజలు ఎంతో ఆశతో వస్తుంటారని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాల సమిష్టిగా చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా, జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ను అడ్డుకున్న రైతులు, ప్రజలు



**యాదగిరిగుట్ట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని ధర్మారెడ్డి గూడెం గ్రామంలో ఏలాంటి అనుమతులు లేకుండా రాత్రి, పగలు అనే తేడా లేకుండా యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను సోమవారం నాడు గ్రామ ప్రజలు, రైతులు అడ్డుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళకు ఇసుక పర్మిషన్ ముసుగులో వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి, ఇసుకను డంపు చేసి రహస్యంగా లారీలలో హైదరాబాద్ కు తరలించి అక్రమార్కులు లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. ఆలేరు, రాజపేట రెవెన్యూ పరిధిలోని ఇసుకను అక్రమంగా యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామానికి తరలిస్తున్నారని రైతులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుకను అక్రమంగా తరలించడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటిపోయి తమ కులాలు ఎండిపోతున్నాయని రైతులు కన్నీరు పెడుతున్నారు. రైతులు ఆందోళన చేస్తున్న పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు....



## మల్లు రవికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన బండ్రు

**ఆలేరు జూలై 14 (అఖండ భూమి న్యూస్):** నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి జన్మదినం సందర్భంగా సోమవారం నాడు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## వృత్తిపమాదంలో ప్రమాదానికి గురైన కార్మికుల బకాయి ఎక్స్గ్రేషియాను వెంటనే చెల్లించాలి






కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్...

**భువనగిరి జూలై 14 (అఖండ భూమి న్యూస్):** కల్లుగీత కార్మిక వృత్తిలో ప్రమాదానికి గురైన గీత కార్మికులకు చెల్లించాల్సిన ఎక్స్గ్రేషియను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు మాట్లాడుతూ కల్లుగీత వత్తులో ప్రమాదానికి గురై మరణించిన, శాశ్వత అంగవైకల్యం, తాత్కాలిక అంగవైకల్యం పొందిన 700 మంది గీతా కార్మికులకు ఎక్స్గ్రేషియా మంజూరు ఆయన ప్రభుత్వం నిధులను విడుదల చేయడం లేదని ఆరోపించారు. వెంటనే నిధులను మంజూరు చేసి బాధితులకు అందజేయాలని డిమాండ్ చేశారు. గీత వృత్తి అన్ని వృత్తుల కంటే అత్యంత ప్రమాదకరమైన వృత్తి అని చెప్పారు. గీత కార్మికులు గత్యంతరం లేక గీత వచ్చి చేస్తూ, తమ కుటుంబాలను పోషించుకుంటున్నాయని తెలిపారు. జిల్లాలో సంవత్సర కాలంలో 103 మంది ప్రమాదాలకు గురై ఎక్సైజ్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోగా 98 మంది కార్మికులకు జిల్లా కలెక్టర్ ద్వారా ఎక్స్గ్రేషియా మంజూరు అయిందని గుర్తు చేశారు. ఎక్స్గ్రేషియా డబ్బులను బాధ్యత కుటుంబాలకు వందక పోవడంతో వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం జులై నెలలో లస్కర్ కూడా గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీతా కార్మికులకు ప్రమాదాల నివారించడం కోసం కాటమయ్య రక్షణ కవచాలను విడుదల చేసిన సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ ఎక్స్గ్రేషియా నిధులను వారం రోజులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. హామీ ఇచ్చే సంవత్సరం గడిచిన నేటికీ బాధ్యత కుటుంబాలకు అందకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. జిల్లాలో 14,262 మంది గీతా కార్మికులు వృత్తిలో కొనసాగుతున్న నేటి వరకు వారికి కాటమయ్య రక్షణ కవచాలు అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా డబ్బులను బాధ్యత కుటుంబాలకు అందించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాగిర్ కిష్టయ్య, రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు, అంతటి అశోక్, మైసయ్య, మట్ట బాలరాజు, గడ్డమీద సోములు, మచ్చ భాస్కర్, ముఖేష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు....

## నవీన్ పై దాడికి నిరసనగా కవిత దిష్టిబొమ్మ దహనం



**వర్ధన్నపేట జూలై 14 (అఖండ భూమి న్యూస్):** బీసీ సామాజిక నాయకులు, ప్రముఖ పాత్రికేయులు, శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని జాగృతి గుండాల హత్యాయత్నానికి నిరసనగా సోమవారం నాడు వర్ధన్నపేట బీసీ ఐక్యవేదిక, తీన్మార్ మల్లన్న టీం కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీల తరఫున గల వ్యక్తి మాట్లాడుతున్న వారిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితువు పలికారు. దశాబ్ద కాలం నుండి జరుగుతున్న అన్యాయాలను,అణచివేతలను, దోపిడీ విధానాన్ని నిరంతరం ప్రజలకు వివరిస్తూ, ప్రజలలో చైతన్యం నింపుతున్న ఎమ్మెల్సీపై దాడి చేయడం బీసీలపై దాడి చేయడమేనని అన్నారు. కల్వకుంట్ల కవితకు బీసీలపై ప్రేమ ఉంటే పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్ళ నాన్న కెసిఆర్ హయాంలో బీసీలపై జరుగుతున్న అన్యాయం గురించి, బీసీ రిజర్వేషన్లను 33% నుండి 22 శాతానికి కెసిఆర్ తీసుకొచ్చినప్పుడు ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సారా వ్యాపారం చేసి అడ్డంగా దొరికి జేరిపోయిన కవితకు బీసీలతో ఏమి సంబంధం అని ప్రశ్నించారు. సొంత తండ్రి, అన్నతోపాటు బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎవరు కూడా కవితను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తన ఉనికి కోసమే జాగృతి అనే సంస్థలో గుండాలను చేర్చుకొని, బీసీలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి దాడులు చేసిన తీన్మార్ మల్లన్న, బీసీ సామాజిక వర్గం భయపడే ప్రసక్తే లేదని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం సాధించే వరకు విస్తరించని కోరడం కొనసాగిస్తామని బీసీ ఐక్యవేదిక నాయకులు కవితను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బీసీ ఐక్యవేదిక నాయకులు, తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు ఆకుల మనోజ్, బిసి ఐక్యవేదిక వ్యవస్థాపక నాయకులు పూజారి రాజు, ఆరేల్లి నాగార్జున, ఆవుల ప్రవీణ్, నోముల గౌరవ్, పాలకుర్తి ఇంచార్జి గాడి పెల్లి యాకన్న, పెద్ద వంగర మండల ఇంచార్జి గారిగంటి నవీన్, గాండ్ల రమేష్, మామిళ్ల చెన్నయ్య, నోముల గౌరవ్, బూర అశోక్, మదత ప్రశాంత్, గూబ అజయ్, సమ్మెట రాజు, తదితరులు పాల్గొన్నారు...

## యావత్ భారత దేశానికే తెలంగాణా రోల్ మోడల్

80%నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం

తెల్ల రేషన్ కార్డుల పంపిణీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం

రాష్ట్ర వ్యాప్తంగా 5.61 లక్షలకు పైగా రేషన్ కార్డులు

అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డుల

ఆహార భద్రత కు పెద్ద పీట వేసింది సోనియాగాంధీ

మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి




**సూర్యాపేట, జూలై 14 (అఖండ భూమి న్యూస్):** నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డుల మంజూరులో యావత్ భారత దేశంలో నే తెలంగాణా రాష్ట్రం రోల్ మోడల్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డుల పంపిణీ రాష్ట్ర చరిత్రలోనే చారిత్రాత్మక సందర్భంగా ఆయన అభివర్ణించారు. ఏక కాలంలో 5.61 లక్షల పై చిలుకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి రాష్ట్ర జనాభాలో 80% నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చెస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణా నిలిచిందని ఆయన తెలిపారు సోమవారం సాయంత్రం సూర్యపేట జిల్లా పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మందుల సామ్యూల్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగిస్తూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను అందజేస్తామని,కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఆహార భద్రతకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పెద్ద పీట వేయడంతో పాటు యూ.పి.ఏ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక చట్టాన్ని రూపొందని ఆయన గుర్తుచేశారు. అధినేత్రి సోనియాగాంధీ ఆలోచనా విదానాన్ని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అమలులోకి తెచ్చామన్నారు. పదేళ్ల బి.ఆర్ ఎస్ పాలనలో అర్హులైన వారికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయక పోగా కనీసంలో కనీసం అప్పటికే ఉన్న తెల్ల రేషన్ కార్డులలో కొత్త సభ్యులను చేర్పించ లేకపోయారని ఆయన మండిపడ్డారు. కాకపోతే ఉప ఎన్నికలు వచ్చిన సందర్భంలో మాత్రం తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియకు తెరలేపి బి.ఆర్.ఎస్ పాలకులు లబ్ది పొందారని ఆయన విమర్శించారు. తద్వారా లక్షలాదిమంది పేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన చెప్పారు. అటువంటి పరిస్థితులను అధిగమించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందే తడవుగా అర్హులైన నిరుపేదలకు కొత్త తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు అప్పటికే ఉన్న తెల్ల రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులను చేర్పించే ప్రక్రియ చేపట్టామన్నారు. 11 సంవత్సరాల తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరు వంటి విపలవాత్మకమైన నిర్ణయం తీసుకున్న మీదట రాష్ట్రంలో లబ్దిదారుల సంఖ్య 3.09 కోట్లకు చేరుకుందన్నారు. తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ రాష్ట్రంలో మహత్తరమైన మార్పుకు సంకేతంగా నిలిచి పోతుందన్నారు. ఏక కాలంలో 5.6 లక్షల తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు రాష్ట్ర జనాభాలో 80% పై చిలుకు జనాభాకు ఒక్కో వ్యక్తికి ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నది ఏకైక తెలంగాణా రాష్ట్రం మాత్రమే నని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2023 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ వచ్చినప్పుడు పౌర సరఫరాల శాఖా పూర్తిగా అప్పుల సంక్షోభంలో కూరుకు పోయిందన్నారు.పౌర సరఫరాల శాఖా 59,000 వేల కోట్ల అప్పులతో 11,000 వేల కోట్ల నష్టాలతో అఘామాఘంగా పౌర సరఫరాల శాఖ మిగిలి పోయిందన్నారు. అటువంటి పరిస్థితిలలో అధికారంలోకి వచ్చిన తాము పౌర సరఫరాల శాఖను స్థిరకరించేందుకు అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. అధికారంలోకి వచ్చిన 18 నెలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో శాఖా పూర్వస్థితికి వచ్చిందన్నారు. గడిచిన ప్రభుత్వ హయాంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం తినేందుకు ప్రజలు ఇష్ట పడక పోవడంతో పక్కదోవ పట్టి అనేక అక్రమాలకు తెర లేచాయన్నారు అటువంటి పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధ్యయనం చేసి నిరుపేదలకు కడుపు నిండేలా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సాలీనా 13,000 కోట్లు ఖర్చు పెట్టి పేద ప్రజలందరికీ సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సన్న బియ్యం పంపిణీకి సరిపడా ధాన్యం ఉత్పత్తికి గాను ముందెన్నడూ లేని రీతిలో 500 బోనస్ ఇచ్చి మరీ సన్నాలను ప్రోత్సాహించామన్నారు. అదే సమయంలో రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాలతో రాష్ట్రంలో రికార్డ్ స్థాయి ధాన్యం దిగుబడి నమోదు చేసుకుందన్నారు. దేశచరిత్రలోనే 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేసిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణా రికార్డు సృష్టించిందన్నారు.

## నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు



మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా

బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని. బెల్ట్ షాపులు తెరిచారు

తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సూర్యాపేట, జూలై 14 (అఖండ భూమి న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి..గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

### మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్

మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ పంపిణి చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559